# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 14, ఏప్రిల్ 2023 16 పేజీలు




2లో...

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి ఏప్రిల్ 13 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మి నరసింహస్వామి నిత్యకళ్యాణంను

### రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా॥ 06 : 34

సహర్

ఉ॥ 04 : 34





## పత్తికి మద్దతు ధర..

# వచ్చేదెన్నడో?

నల్లగొండ టౌన్, ప్రభాతవార్త : పత్తికి మద్దతు ధర లేక గత కొద్ది రోజులుగా రైతులు పత్తి పంటను ఇంట్లోనే నిల్వ ఉంచుకుంటున్నారు. మద్దతు ధర వచ్చిన తరువాతే అమ్ముదామని వేచి చూస్తున్న రైతులకు కొత్త తలనొప్పి వచ్చి పడింది. పత్తికి సరైన ధర లేకపోవడంతో రైతులు పత్తిని నిల్వ చేసి పెట్టుకుంటున్నారు. ధర రాగానే అమ్మేద్దామనే ఉద్దేశ్యంతో నెలలుగా నిల్వ ఉంచడంతో ఇప్పుడు అదే వారికి శాపంగా మారుతోంది. ధర పెరుగుడు దేవుడెరుగు కానీ ఉన్న ఆరోగ్యం క్షీణిస్తుందని వాపోతున్నారు. చర్మ సంబంధిత వైద్యుల వద్దకు జిల్లా రైతులు, వారి కుటుంబ సభ్యులు వందలాదిగా వెళ్తుండడమే ఇందుకు నిదర్శనం.

**ఇంట్లో పత్తి నిల్వలు చర్మవ్యాధులతో అవస్థలు పడుతున్న రైతులు**

### చర్మ వ్యాధులతో అవస్థలు

ఈసారి వర్షాలు భారీ ఎత్తున కురవడంతో జిల్లాలో పత్తి కూడా ఎక్కువ పండింది. సంవత్సరం మొదటి దశలో పత్తికి రూ. 14 వేలు నుండి 17 వేల వరకు ధర పలికింది. తరువాత పత్తికి మద్దతు ధర లేకపోవడంతో ఈసారి పత్తిని జిల్లా రైతులు ఇంట్లోనే నిల్వ చేసుకున్నారు. ఇందులో భాగంగా



2లో..

ఈసారి బిటి పత్తి రైతులు సాగు చేశారు. బిటి పత్తి విత్తనం భారత్‌లోకి 2001 బిటి అనేది బాసిల్లస్ పురం జెనిసిస్ అనే



## పాఠశాలల పున: ప్రారంభం రోజే.. పుస్తకాల పంపిణీ

**నిర్ణయించిన ప్రభుత్వం ఈమేరకు పుస్తకాల సరఫరాకు చర్యలు**

ప్రభాతవార్త-నల్లగొండ : కొత్త విద్యాసంవత్సరంలో పాఠశాలలు తెరిచే తొలి రోజు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు పుస్తకాల సరఫరాకు చర్యలు చేపట్టింది. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమం కూడా ప్రారంభించడంతో రెండు విడతలుగా పుస్తకాలు పంపిణీ చేస్తోంది. 2022-23 విద్యాసంవత్సరంలో పుస్తకాల ముద్రణ ఆలస్యం కావడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈసారి అలా జరగడానికి వీల్లేదంటూ ముందే ప్రణాళిక ప్రకారం ముద్రణకు శ్రీకారం చుట్టారు. కొన్ని పుస్తకాలు ఇదివరకే జిల్లాకు చేరవేశారు. ఈ నెలలో మరికొన్ని వచ్చాయి.

### గతేడాది ఆంగ్ల మాధ్యమంతో ఇబ్బందులు..

ప్రభుత్వ పాఠశాలల్లో 2022-23 విద్యాసంవతరంలో ఆంగ్ల మాధ్యమం ప్రారంభించారు. వారికి పుస్తకాలను స్పెల్-1,2 ముద్రించారు. మొదటి స్పెల్ పుస్తకాలు ముద్రణలో ఆసల్యం కావడంతో



2లో...



2లో...

## ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు నిర్వహించుకునేలా చర్యలు తీసుకోవాలి


**: కలెక్టర్ పమేలా సత్పతి**

బీబీనగర్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్య అధికారులకు సూచించారు. బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని



16లో..



## దేవరకొండ వ్యవసాయ మార్కెట్‌లో సమస్యల తిష్ట

## మరికొద్ది నెలల్లో ముగియనున్న పదవీ కాలం

2లో...

-మచ్చుకైన కనిపించని ఏకగ్రీవ నజారాన

-సర్పంచ్‌లకు తప్పని ఎదురుచూపులు

-రూ.59.25 కోట్ల నిధుల బకాయిలు

## పాఠశాల పున: ప్రారంభంరోజే పుస్తకాలు పంపిణీ

(మొదటి పేజీ తరువాయి..)

సరఫరాలో ఆలస్యం అయ్యింది. పూర్తిస్థాయిలో ముద్రణకాకపోవడంతో గతేడాది అక్టోబర్, నవంబర్ వరకు సరఫరా అవుతూనే ఉన్నాయి. చాలా మందికి అందకపోవడంతో స్నేహితుల వద్ద పుస్తకాలను తీసుకుని చదువుకున్నారు. కొత్త విద్యాసంవత్సరంలో అలాంటి ఇబ్బందులు రాకూడదన్న ఉద్ధేశ్యంతో విడతల వారీగా జిల్లాకు పాఠ్యపుస్తకాలను తరలిస్తున్నారు. జిల్లాకు వస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు పక్కదారి పట్టకుండా వాటిపై ముద్రించిన బార్‌కోడ్ వివరాలను నమోదు చేసుకొని గోదాంలో భద్రపరుస్తున్నారు.

నిఘా అవసరం..

ప్రభుత్వ పాఠశాలలకు ఉచితంగా సరఫరా చేసే పుస్తకాలు పక్కదారి పట్టకుండా అధికారులు నిఘా పెట్టాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర ఉన్నతాధికారులు పుస్తకాల ముద్రణ సమయంలోనే జాగ్రత్త వహిస్తూ వాటిపై వరుస సంఖ్య, క్యూఆర్ కోడ్ ముద్రిస్తున్నా పలుచోట్ల ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత పుస్తకాలు ప్రత్యక్షం అవుతున్నాయి. జిల్లాకు ఎన్ని అవసరమో ముందే ఇండెంట్ తీసుకుని పుస్తకాలు సరిపడా సరఫరా చేస్తున్నా చివరికి వచ్చేసరికి చాలామందికి ఒకటి, రెండు పుస్తకాలు అందించలేకపోతున్నారు. అంటే అవి పక్కదారి పడుతున్నాయని అర్థం అవుతోంది. బహిరంగ మార్కెట్‌లో పుస్తకాల ధర రూ.వందల్లో ఉండటంతో పలువురు ఉచిత పుస్తకాలను పక్కదారి పట్టిస్తున్నారు. దీంతో ప్రభుత్వ ఖజానాపై భారం పడుతోంది. ముందు నుంచి పకడ్బందీగా నిఘా ఉంచితే విద్యార్థులందరికీ సరిపడా పుస్తకాలు అందుతాయని పలువురు కోరుతున్నారు.

# మరికొద్ది నెలల్లో ముగియనున్న పదవీ కాలం

**మరికొద్ది నెలలో ముగియనున్న పదివి కాలం**

**మచ్చుకైన కనిపించని ఏకగ్రీవ నజారాన**

**సర్పంచ్‌లకు తప్పని ఎదురుచూపులు**

**రూ.59.25 కోట్ల నిధుల బకాయిలు**

గుండాల ప్రభాతవార్త:

మరికొద్ది నెలల్లో పదవి కాలం ముగుస్తున్న ఏకగ్రీవ నజారానకు అతిగతి లేకుండా పోయింది. వివరాల్లోకి వెళితే ప్రశాంతవాతావరణంలో ఏకగ్రీవంగా ఎన్నికలు నిర్వహించుకుంటే ప్రభుత్వం నజరానాలు ప్రకటించింది. ఎన్నికలు నిర్వహించి నాలుగేళ్ల గడిచిపోతున్నా మరికొద్ది నెలల్లో పదవి కాల ముగుస్తున్న సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నేటికి కార్యరూపందాల్చక పోవడంతో ఏకగ్రీవంగా ఎన్నికలు జరుపుకున్న పాలకవర్గాల నుండి సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 2019 జనవరి నెలలో ఎన్నికలు నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామాలకు రూ.10లక్షలతో పాటు ఎమ్మెల్యేగా గ్రాంటు కింద మరో రూ.15లక్షలు సదరు గ్రామాలకు అందనున్నట్లు ప్రకటనలు వెలువడడంతో ఉమ్మడి నల్గొండ జిల్లాలో 237 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. ఇందుకుగాను ప్రభుత్వం నుండి సుమారుగా రూ.59.25 కోట్లు గ్రామ పంచాయతీలకు విడుదల కావాల్సి ఉంది. ఏండ్లు గడిచిపోతున్నా ఏకగ్రీవ నజరాణాలకు అతిగతిలేకుండా పోవడంతో సదరు గ్రామపంచాయతీ




పాలకవర్గ సభ్యులు ప్రభుత్వం నుండి నిధుల రాక కోసం నిరీక్షణలు చేయక తప్పడంలేదు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను ఏకగ్రీవంగా జరుపుకుంటే ప్రభుత్వం నుండి ఏకగ్రీవ నజరాణ సుమారు రూ.25లక్షలు వస్తే తమ గ్రామాల్లో అనేక సంక్షేమ అభివృద్ధి పనులు చేపడతామని, కళలు కన్న ప్రజాప్రతినిధుల ఆశలు కళలుగానే మిగిలిపోతున్నాయి. సూర్యాపేట జిల్లాలో మొత్తం 475 పంచాయతీలకు తొలి విడత జరిగిన ఎన్నికల్లో 12 పంచాయతీలకు ఏకగ్రీవ నజరానానిధులు రావాల్సి ఉంది. అదేవిధంగా నల్గొండ జిల్లాలో 837 పంచాయతీలకు 120 గ్రామపంచాయతీలు ఏకగ్రీవ ఎన్నికలు జరిగాయి. అలాగే0 యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామపంచాయతీలో గాను సుమారుగా 63 గ్రామపంచాయతీలు ఎన్నికలు జరిగాయి. ప్రభుత్వ నజరానా కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్నాయి.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణకు వెళ్లే వారి కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్**

*కొత్తగూడెం, ఫిబ్రవరి 13 - ప్రభాతవార్త:*

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు వెళ్లే వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ అనుదీప్ తెలిపారు. గురువారం ఐడీవోసీ కార్యాలయం నేంచి విగ్రహావిష్కరణకు వెళ్తున్న ప్రజలకు రవాణా సౌకర్యం, అల్పాహారం, భోజనాలు ఏర్పాటు, పార్కింగ్ తదితర అంశాలపై రెవెన్యూ, పంచాయతీరాజ్, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అందరినీ సమన్వయం చేసుకుంటూ క్షేమంగా వెళ్లి వచ్చేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. భారత రాజ్యాంగ నిర్మాత 125 అడుగుల విగ్రహం



ఆవిష్కరణకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టి పూర్తి చేసిందని చాలా సంతోషంగా ఉందని అన్నారు. నియోజకవర్గానికి ఆరు బస్సులను ఏర్పాటు చేశామని, ప్రతీ బస్సు బయల్దేరినప్పటి నుంచి సభా ప్రాంగణానికి చేరే వరకు, అలాగే తిరిగి కార్యస్థానాలకు వచ్చే వరకు యాప్ ద్వారా పర్యవేక్షణ చేనున్నట్లు చెప్పారు. యాప్ ద్వారా ఎక్కడ ఉన్నామో లైవ్ లొకేషన్ తెలుస్తుందని, లైజన్ ఆధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహావిష్కరణకు మన జిల్లా తరపున పెద్ద సంఖ్యలో తరలి వెళ్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉన్నందున ఎల్‌బీ నగర్ నుంచి పారడైజ్ మీదుగా నెక్లెస్‌రోడ్‌కు చేరుకోవాలని అనాననరు. సభా ప్రాంగణంలో ఏ జిల్లాకు ఆ జిల్లా సిటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, మన జిల్లాకు కేటాయించిన స్థలంలో ఉండాలని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జెడ్పీ సీఈవో విద్యాలత, డీపీవో రమాకాంత్, పరిశ్రమల శాఖ జీఎం సీతారాం, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# నెహ్రూనగర్‌లో తీవ్ర నీటి కొరత

**- ఖాళీ బిందెలతో మహిళల నిరసన**

**- పట్టించుకోని సర్పంచ్**

**- నిరుపయోగంగా మారిన వాటర్‌ట్యాంకు**

*ఇల్లెందు రూరల్, ఏప్రిల్ 13 - ప్రభాతవార్త:*

మండలంలోని నెహ్రూనగర్‌లో తీవ్ర నీటి కొరత ఏర్పడింది. పలుమార్లు విన్నవించుకున్నా అధికారులు ఎవరో పాట్టించుకోవడం లేదంటూ గ్రామస్తులు ఆందోళనకు దిగారు. వాటర్ ట్యాంకు ఉన్నా అది నిరుపయోగంగా మారింది. స్థానిక సర్పంచ్ గ్రామాలను పట్టించుకోవడం లేదంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇల్లెందు మండలంలోని ఒడ్డుగూడెం పంచాయతీ పరిధిలో ఉన్న నెహ్రూనగర్‌లో తాగునీటి కోసం ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారు. మిషన్ భగీరథ వాటర్ ట్యాంకును నిర్మించి తమ గ్రామానికి మంచినీటి సరఫరాను అందించకుండా చోద్యం చూస్తున్నారంటూ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు అర్జీలను సమర్పించినా బేఖాతరు చేస్తున్నారంటూ మండిపడుతున్నారు. మంచినీటి శాఖ ఏఈ, డీఈ అధికారులు వెంటనే స్పందించి వేసవిలో గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందులను పరిషనకరించడానికి స్పందించాలని వారు కోరుతున్నారు. ఈ నిరసనలో గ్రామ పెద్ద మాలోత్ ధన్సింగ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పత్తికి మద్దతు ధర వచ్చేదెన్నడో?

(మొదటి పేజీ తరువాయి..)

సాగులో రైతులు కృత్రిమ రసాయనాలు వాడకం మోతాదును పెంచడం కూడా పంట ఉత్పత్తుల్లో దుష్పరిణామాలకు కారణమనే విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి. పత్తి, ధూళి రేణువులతో అలర్జీ భాదితుల సంఖ్య పెరుగుతున్న మాట వాస్తవం. అలర్జీ, శ్వాస సంబంధిత ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రులకు వెళ్తున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. పత్తిలో అలర్జీ కారక ఆనవాళ్లు ఉన్నాయి. పత్తిని సరైన పద్దతిలో నిల్వ చేయకపోవడం, కంటికి కనిపించని ధూళి రేణువులతో శ్వాస సంబంధిత ఆరోగ్య సమస్యలు కూడా రైతు కుటుంబాల్లో తలెత్తుతున్నాయి గిట్టుబాటు ధర కోసం ఉంచితే. పత్తి ధూళిలోని సూక్ష్మక్రిములతో దురద కలుగుతుంది. దీంతో చర్మం ఎర్రబడడం, దద్దుర్లు, మంట లక్షణాలు కనిపిస్తున్నాయి. అలాగే శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, దగ్గు వంటి లక్షణాలు కూడా కనిపిస్తున్నాయి. ఇంట్లో చిన్న పిల్లలు ఉన్న వారు చిన్న పిల్లల్లో ఈ సమస్య ఎక్కువగా ఉందని విశ్లేషకులు అభి ప్రాయపడుతున్నారు.

## శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గురువారం ప్రత్యే క పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచారు ్యలు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు నిర్వహించుకులా చర్యలు తీసుకోవాలి : కలెక్టర్ పమేలా సత్పతి

(మొదటి పేజీ తరువాయి..)

గురువారం ఆమె సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. గ్రామంలో ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించాలని, అర్హత కలిగిన వారికి కళ్ల అద్దాలు అందించాలన్నారు. కంటి పరీక్షలు అద్దాల పంపిణీ వివరాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. గురువారం రోజున 125 మందికి కంటి వెగులు పరీక్షలు నిర్వహించామని, వారిలో 31 మందికి కళ్ల అద్దాలు అందించామని కంటి వెలుగు శిబిరం మెడికల్ ఆఫీసర్ డా॥సుష్మ కలెక్టర్‌కు వివరించారు.

## మహిళా సమ్మాన్ సేవింగ్స్‌పై అవగాహన

*అశ్వాపురం,ఏప్రిల్13,ప్రభాతవార్త.*

2023-24కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో ఆర్థికమంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ మహిళలకోసం ప్రవేశపెట్టిన మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్‌పై అశ్వాపురం సబ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలోని తొమ్మిది బ్రాంచ్‌ల పోస్ట్ మాస్టర్, అసిస్టెంట్ పోస్ట్ మాస్టర్‌లకు సబ్ పోస్ట్‌మాస్టర్ సత్యభాస్కర్ ఆధ్వర్యంలో గురువారం గౌతమీనగర్‌లోని కార్యాలయంలో ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోస్టల్స్ సురేందర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం 31.3.25వరకు మాత్రమే అమలులో వుంటుందని, కనీస పెట్టుబడి 1000రూపాయల నుండి 2లక్షలవరకు డిపాజిట్ చేయవచ్చని, వడ్డీరేటు గరిష్టంగా 7.5శాతం చెల్లిస్తుందని, అత్యవసరంగా తీసుకోవాల్సివస్తే వడ్డీలో 2శాతం తగ్గించుకొని ఆరువ రాసాల తర్వాత ఎప్పుడైనా తీసుకోవచ్చని, లేదా సంవత్సరం తర్వాత పెట్టుబడిలో 40శాతం తీసుకోవచ్చని, ఒకే ఖాతా తెరవాలని, జాయింట్ ఎకౌంట్‌లకు అవకాశంలేదని తెలిపారు.

## సింగరేణి భవిష్యత్తు ప్రమాదం

*కొత్తగూడెం, ఏప్రిల్ 13 - ప్రభాతవార్త:*

"కన్నతల్లికి అన్నం పెట్టనోడు... పిన్నతల్లికి బంగారు గాజులు చేయిస్తారట.. సింగరేణి యాజమాన్యం వైజాగ్ స్టీల్ ప్లాంట్‌లో వాటా కొనుగోలుపై బిడ్‌లో పాల్గొంటారన... సింగరేణి ప్రధాన వ్యాపారం, నైపుణ్యం బొగ్గు తీయడం కదా అయిన కానీ సింగరేణి ప్రాంతంలోని 4 బొగ్గు బ్లాకుల కోసం మాత్రం బిడ్డింగ్‌లో పాల్గొనదంట... స్వార్ధ రాజకీయ నిర్ణయాలతో సింగరేణి భవిష్యత్తు ప్రమాదం అని బీఎంఎస్ వేజ్‌బోర్డు మెంబర్, కార్యదర్శి మాధవ్‌నాయక్ అన్నారు. గురువారం రాత్రి బీఎంఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పార్లమెంట్ చట్టం ద్వారా దేశంలోని బొగ్గు గనులు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు వేలం ద్వారా పొందాలని, ఉన్న అట్టి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్వార్ధ రాజకీయంతో సింగరేణిలోని బొగ్గు బ్లాక్‌లను కేటాయింపులను వేలంలో పాల్గొనకుండా సింగరేని యాజమాన్యంపై ఒత్తిడి చేస్తూ మరోపక్క ఇతర రాష్ట్రం ఒరిస్సాలోని బొగ్గు గనుల వేలం పొల్గొన్నట్లుగానే వీఎస్‌పీ వైజాగ్ స్టీల్ ప్లాంట్‌లో వాటా కొనుగోలు కోసం బిడ్‌లో పాల్గొనడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు సింగరేని ద్వారా చేయించడం సింగరేణి సంస్థను బలి చేయడానికి పూనుకోవడం శోచనీయమని అన్నారు.

# సక్రమంగా అందని మిషన్ భగీరథ నీరు

## మండల సభలో సభ్యుల ధ్వజం

నడిగూడెం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

గ్రామాల్లో నిర్మించిన మిషన్ భగీరథ ట్యాంకులు ఉత్సవ విగ్రహాలుగా మిగిలాయని, సక్రమంగా నీరు సరఫరా జరగకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని గురువారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో పలువురు సభ్యులు ధ్వజమెత్తారు. కోట్లాది రూపాయలు వెచ్చించి ఇంటింటికి నీరు సరఫరా చేస్తామనే ప్రభుత్వ లక్ష్యం అమలుకు నోచుకోని పరిస్థితి నెలకొందన్నారు. పైపులు లీకేజి కావడం, నీరు వృధాగా పోవడం, ట్యాంకుల నీరు ఎక్కకపోవడం తదితర సమస్యలతో మిషన్ భగీరథ లక్ష్యం దెబ్బతిన్నదన్నారు. జడ్పీటీసీ బాణాల కవిత నాగరాజు మాట్లాడుతూ స్థానికంగా మిషన్ భగీరథ నీరు సక్రమంగా అందడం లేదని పేర్కొనడంతో అధికారులు స్పందించారు. డీఈ దేవభిక్షం మాట్లాడుతూ పలుచోట్ల పైపులు లీకవడంతో సమస్య ఏర్పడిందని, పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు. కరివిరాలలో కూడా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లల్లో ఉంటున్న వారికి మిషన్ భగీరథ నీరు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలోని ఎక్కువ గ్రామాల్లో నీరందని పరిస్థితి నెలకొందని




పలువురు సభ్యులు ధ్వజమెత్తారు. వేసవిలోనే ఈ రకమైన పరిస్థితి ఉంటే తాగు నీటి సమస్య తీరేదెలా అని ప్రశ్నిస్తున్నారు. చాకిరాల సర్పంచ్ యాతాకుల వీరస్వామి మాట్లాడుతూ విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో ఇబ్బ ందులు పడుతున్నామన్నారు. తెల్లబెల్లి సర్పంచ్ దేవబత్తిని వెంకటనర్సయ్య మాట్లాడుతూ అర్హులు ఎంతో మంది రేషన్ కార్డులకు ధరఖాస్తులు చేసుకున్నందున మంజూరు చేసేలా చూడాలనా న్నారు. వివిధ శాఖల అధికారులు నివేదికలు చదివి వినిపించారు. ఉపాధి హామీ పథక పనుల వద్ద కూలీలకు తగిన సౌకర్యాలు కల్పించాలని పలువురు సభ్యులు కోరారు. ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు మాట్లాడుతూ మండలంలో పెండింగ్‌లో ఉన్న పనులన్నీ పూర్తిగావించేందుకు అధికారులు చర్యలు తీసుకోవా లన్నారు. పంచాయితీరాజ్‌శాఖ పరిధిలో పలు పనులకు బిల్లులు నిలిచిపోయినందున సంబంధిత శాఖ అధికారి అందుబాటులో ఉండి పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. ఎక్సైజ్, ఫారెస్ట్, బిసి వెల్ఫేర్, మత్స్యశాఖ, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు సమావేశానికి హాజరు కాలేదు. హాజరు కాని అధికారుల వివరాలను ఉన్నతాధికారులకు తెలియపరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బడేటి వెంకటేశ్వర్లు యాదవ్, తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపీడీవో యర్రయ్య, సూపరిం టెండెంట్ సయ్యద్ ఇమాం, ఎంఈవో సలీం షరీఫ్, ట్రాన్స్‌కో ఏఈ సైదా, వ్యవసాయాధికారి రాజగోపాల్‌రావు, ఏపీవో నగేష్, ఏపీఎం రామలక్ష్మి, ఆర్‌అండ్‌బి ఏఈ సత్యనారాయణ, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ముత్యాలరావు, ఎంపిటిసిలు గార్లపాటి మాలతి శ్రీనివాసరెడ్డి, జ్యోతి, గోలి సునీత, గుండు శ్రీనివాస్, సర్పంచ్‌లు గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, హనుమయ్య, లక్ష్మీవీణ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# స్వామినాధన్ కమీషన్ సిఫారసులు అమలు చేయాలి

మునగాల, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

అఖిల భారత రైతు సంఘం 88వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం మండల కేంద్రంలో నిర్వహించారు. జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు దేవరం వెంకటరెడ్డి సంఘ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుండి రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందన్నారు. రైతు వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చి వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పగించాలని చేసిన ప్రయత్నాలను రైతు సంఘాలు చేసిన పోరాటాల వల్ల కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకుందన్నారు. స్వామినాధన్ కమిటీ ప్రకారం క్వింటాలుకు రూ. 3 వేలు మద్దతు ధర ఇస్తామని చెప్పి నేటికీ అమలు చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలోని కౌలు రైతులందరికీ రైతుబంధు, రైతుభీమా వర్తింపజేయాలన్నారు. మోటార్లకు మీటర్లు పెట్టే



విధానాన్ని మానుకోవాలన్నారు. ఏక కాలంలో రుణమాఫీ చేయాలని, రుణ విమోచన చట్టానికై పోరాడాలన్నారు. 50 సంవత్సరాలు నిండిన రైతులకు నెలకు రూ. 5 వేల పెన్షన్ ఇవ్వాలన్నారు. తక్షణమే ఐకెపి సెంటర్ల ద్వారా రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేవరం శ్రీనివాసరెడ్డి, గడ్డం వెంకన్న, గడ్డం వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యాగ్రహ బహిరంగ సభను జయప్రదం చేయాలి

మునగాల, ఏప్రిల్ 13 ప్రభాతవార్త




మంచిర్యాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన సత్యాగ్రహ బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు అశోక్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేసినందుకు ఈ నెల 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా మంచిర్యాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సత్యాగ్రహ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సత్యాగ్రహ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఐఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్, జిల్లా ఐఎన్‌టియుసి నాయకులు గంగుల హరిబాబు, మండల కాంగ్రెస్ పార్టీ సహాయ కార్యదర్శి పాలపాటి ప్రవీణ్‌కుమార్, కాసర్ల వెంకట్ పాల్గొన్నారు.

## ఖబరస్తాన్ అభివృద్ధి పనుల పరిశీలన

కోదాడ టౌన్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

బిఆర్ఎస్ ప్రభుత్వం ముస్లిం మైనార్టీల సంక్షేమానికి పెద్ద పీట వేసిందని పలువురు నాయకులు పేర్కొన్నారు. గురువారం కోదాడ పట్టణంలో గల ఖబరస్తాన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను పలువురు నాయకులు కలిసి పరిశీలించారు. కబరస్తాన్‌లో పట్టణ ప్రగతి నిధులు రూ. 30 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, ప్రహరీగోడ, డ్రిప్‌లైన్, ఆహ్లాదాన్ని కలిగించే విధంగా పూల మొక్కలు, చెట్ల పెంపకం వంటి పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గతంలో ముస్లింలను ఓటు బ్యాంకుగానే ప్రభుత్వాలు వాడుకుని వదిలేసేవని నేడు బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం అన్ని మతాలతో సమానంగా ముస్లింల అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. ముస్లిలందరూ బిఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్తిబాబు, ముస్లిం మైనార్టీ నాయకులు అల్తాఫ్ హుస్సేన్, షేక్ నయీం, కౌన్సిలర్ షఫీ, బిఆర్ఎస్ నాయకులు చింతల నాగేశ్వరరావు, వెంపటి మధుసూదన్, మోషిన్‌బాబా, అబ్బు తదితరులు పాల్గొన్నారు.



## కంటి వెలుగు శిబిరాన్ని వినియోగించుకోవాలి

నడిగూడెం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త



మండలంలోని రామాపురం గ్రామంలో గురువారం కంటి వెలుగు శిబిరాన్ని ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, సర్పంచ్ గుజ్జా అనసూర్యమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 18 సంవత్సరాలు నిండిన వారంతా కంటి సమస్యలు ఉంటే శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలన్నారు. గ్రామంలో 10 రోజుల పాటు శిబిరం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు కళ్యాణ్ చక్రవర్తి, లక్ష్మీప్రసన్న, ఉపసర్పంచ్ అంజమ్మ, సింగిల్‌విండో డైరెక్టర్ కోటిరెడ్డి, ఎంపీడీవో యర్రయ్య, డాక్టర్ అనిత, ఎంపీవో లింగారెడ్డి, సర్పంచ్ హనుమయ్య, వైద్య సిబ్బంది మంజుల, శైలజ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## భాధిత కుటుంబానికి బియ్యం పంపిణీ

మునగాల, ఏప్రిల్ 13 ప్రభాతవార్త



ఇందిరానగర్ వాస్తవ్యులు మురుగేసిన రాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో గురువారం ఎన్‌కెఆర్ ట్రస్టు సభ్యులు భాదిత కుటుంబానికి అండగా ఉంటూ 100 కెజిల బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ భాదిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, కుటుంబ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## కోదాడ పెద్ద చెరువులో గుర్రపు డెక్క తొలగింపు

కోదాడ టౌన్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త



సామాజిక న్యాయ వారోత్సవాల్లో భాగంగా బిజెపి జాతీయ కమిటీ సూచన మేరకు గురువారం బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు నూనె సులోచన ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలోని పెద్ద చెరువు అలుగు లోపల పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను, గుర్రపు డెక్క ఆకును నీటిలోకి దిగి వాటిని తొలగించి శుభ్రం చేశారు. దీని వలన చెరువు దిగువ ప్రాంతాల వారికి వేసవి కాలంలో పశువులకు తాగు నీరు సవ్యంగా అందుతాయని అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షులు వంగాల పిచ్చయ్య, కోదాడ అసెంబ్లీ ఓబీసీ మోర్చా కోఆర్డినేటర్స్ దేవరశెట్టి సత్యనారాయణ, మునగాల శ్రీనివాస్, కొదుమూరి విశ్వేశ్వరరావు, నాగేశ్వరరావు, లక్ష్మణ్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, వెంకయ్య, అంజి తదితరులు పాల్గొన్నారు.

## అన్నిదాల్లో కెల్ల గొప్పది రక్తదానం

కోదాడ టౌన్, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త)



అన్ని దానాల కన్నా గొప్పదానం రక్తదానమని, రక్తదానం వలన ఒకరి ప్రాణాలను కాపాడిన వారు అవుతారని ఎంబిఎం బ్లడ్ డోనర్స్ గ్రూప్ సభ్యులు తెలిపారు. గురువారం పట్టణంలోని అర్చన నర్సింగ్ హోంలో మేళ్లచెరువు మండలం కందిబండ గ్రామానికి చెందిన పేరవంగు దేవకరుణకు అత్యవసరంగా బి పాజిటివ్ బ్లడ్ అవసరమని డాక్టర్లు తెలపడంతో ఎంబిఎం బ్లడ్ డోనర్స్ గ్రూప్ సభ్యులైన సాలార్జంగ్‌పేట గ్రామానికి చెందిన గోపి వారికి బ్లడ్ అందించారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ పేదవారికి రక్తం అందించడంలో ఎంతో సహాయకారిగా ఉంటుందన్నారు. రక్తాన్ని డైరెక్టుగా పేషెంట్‌కు అందించడం జరుగుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ ట్రస్ట్ ద్వారా ఎంతో మందికి రక్తాన్ని అందించి ప్రాణదాతలుగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంబిఎం గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్‌లో అంబేద్కర్ జయంతి వారోత్సవాల ముగింపు

కోదాడ రూరల్, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త)



స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో అంబేద్కర్ జయంతిని పురస్క రించుకుని నిర్వహించిన వేడుకలు, కార్యక్రమాలు గురువారం ముగిసి నట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల అకాడమిక్ అడ్వయిజర్ పోతుగంటి నాగేశ్వరరావు పాల్గొని అంబేద్కర్ ఆశయాలను, మార్గాలను ఆయ నను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. వారోత్స వాల సందర్భంగా నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్స్ నాగరాజు, నాగేశ్వరరావు, వెంకట రమేష్, రంగారావు, శ్రీను, అబ్దుల్ మదన్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కమిటీ నియామకం చెల్లదు

మఠంపల్లి/గూడ, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త)

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ముద్దం నర్సింహగౌడ్‌ను నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆదిమళ్ల శంకర్ ఇటీవల జారీ చేసిన ఉత్తర్వులు చెల్లవని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమావత్ శ్రీనునాయక్, బండి హనుమంతులు పేర్కొన్నారు. గురువారం స్థానికంగా వారు మాట్లాడుతూ ఏఐసిసి, టిపిసిసి నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన కమిటీల నియామకం చెల్లదన్నారు. ఈ నెల 20వ తేదీ లోపు డిసిసి ఇచ్చిన ఉత్తర్వులు రద్దు చేయబడతాయని, 20వ తేదీ తరువాత ఏఐసిసి, టిపిసిసి నిబంధనల మేరకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో నూతన కమిటీలు ఏర్పాటు చేయబడతాయన్నారు. అప్పటి నుండి మాత్రమే కమిటీలు చెల్లుబాటు అవుతాయన్నారు. ఈ సమావేశంలో కుంభం శ్రీనివాస్‌రెడ్డి, మునగాల జగాల్‌రెడ్డి, జిల్లా శంకర్, గొడ్డేటి నర్సింహ, చీరబోయిన యాదయ్య, గొడ్డేటి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

కనగల్, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త)



రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. దేశంలో తెలంగాణ రాష్ట్రం మినహా ఏ రాష్ట్రంలో కూడా రైతులు పండించిన పంటలను పూర్తి స్థాయిలో కొనుగోలు చేయడం లేదని, రైతుల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిగా ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులు పండించిన పంటను గిట్టుబాటు ధరలకు కొనుగోలు చేసి రైతు బాంధవుడిగా నిలిచారన్నారు. దళారులను నమ్మి రైతులు మోసపోకుండా రైతులందరూ ప్రభుత్వం సూచించిన నాణ్యతా ప్రమాణాలు పాటించి కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పీఏసీఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముస్లిం పక్షపాతి సీఎం కెసిఆర్ :ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడ రూరల్, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త)



ముస్లిం సోదరులు ఆనందోత్సాహాలతో రంజాన్ పర్వదినం నిర్వహించుకోవాలనేదే ప్రభుత్వ ఉద్దేశ్యమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం పట్టణంలోని 16వ వార్డులో గల మదీనా మసీదులో రంజాన్ సందర్భంగా ప్రభుత్వం నుండి సరఫరా కాబడిన రంజాన్ తోఫా(దుస్తుల)ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగల్లో ప్రభుత్వ భాగ్య స్వామ్యంతో పండుగల ప్రాధాన్యత పెంచా మన్నారు. అన్ని కులాల మతాల మనోభావాలకు అనుగుణంగా నిర్వహించుకునే పండుల్లో ప్రభుత్వం భాగస్వామ్యమై పండుగులు ఘనంగా నిర్వహించుకునేందుకు సహకార ం అందించి ఐదన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ మైనార్టీల పక్షపాతి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముస్లింలను సామాజికంగా, విద్యాపరంగా, రాజకీయంగా చైతన్యపరిచామన్నారు. ముస్లింలకు షాదీ ముబారక్ పథకం, మైనార్టీ గురుకులాలు, ఈద్గాలు, మసీదులు, ఖబరస్తాన్‌లు పీర్ల కొట్టాల అభివృద్ధి, మౌజన్, ఇమామ్‌లకు గౌరవ వేతనాలు ఇస్తూ వారిని ఆర్థికంగా ఆదుకుంటున్నామన్నారు. గత పాలకవర్గాలు ముస్లింలను ఓటు బ్యాంకుగా వాడుకున్నారే తప్ప వారికి చేసిందేమీ లేదని విమర్శించారు. రంజాన్ పండుగ రోజు కొత్త బట్టలు ధరించి ఆనందంగా జరుపు కోవాలని కోరారు. పవిత్రతకు మారుపేరైన రంజాన్ ఈ మాసంలో ఉపవాస దీక్షకు ప్రభుత్వం తరపున విందులు ఏర్పాటు చేస్తూ ముస్లింల ఆదరాభి మానాలు పొందుతుందన్నారు. ముస్లింలు కెసిఆర్ వెంట నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కవితారెడ్డి, కౌన్సిలర్ కల్లూరి పద్మజ, చందు నాగేశ్వరరావు, అల్తాఫ్ హుస్సేన్, షఫీ, వెంపటి మధుసూదన్, తహసీల్దార్ శ్రీనివాస్‌శర్మ, ముస్లిం మైనార్టీ నాయకులు నయీం, అబ్బు, మోషీన్ బాబా తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నిడమనూరు, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త)



రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని రాజన్నగూడెం, సూరేపల్లి గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. దేశంలో తెలంగాణ రాష్ట్రం మినహా ఏ రాష్ట్రంలో కూడా రైతులు పండించిన పంటలను పూర్తి స్థాయిలో కొనుగోలు చేయడం లేదని, రైతుల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిగా ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులు పండించిన పంటను గిట్టుబాటు ధరలకు కొనుగోలు చేసి రైతు బాంధవుడిగా నిలిచారన్నారు. దళారులను నమ్మి రైతులు మోసపోకుండా రైతులందరూ ప్రభుత్వం సూచించిన నాణ్యతా ప్రమాణాలు పాటించి కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు మన్నెం రంజిత్ యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ కె.వి రామారావు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు అంకతి వెంకట రమణ, రాజన్నగూడెం సర్పంచ్ ముంగి శివ మారయ్య, సర్పంచ్‌ల ఫక్షరం మండల అధ్యక్షుడు పోలే డేవిడ్, మాజీ సొసైటీ చైర్మన్ బత్తుల అశోక్, వెనిగండ్ల ఎంపిటిసి చింతమళ్ల ప్రమీల వెంకన్న, ఎఆర్ మురళి, పీఏసీఎస్ డైరెక్టర్లు పోలే రవి, దయాకర్‌రెడ్డి, కోట్ల సైదులు, బత్తుల సుజయ్, బుర్రి పరమేష్, ముదిగొండ లింగయ్య, సమభావన సంఘం లీడర్లు, వ్యవసాయశాఖ అధికారులుఎ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పాలకవీడు, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త)



అఖిల భారత రైతు సంఘం 88వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం మండల కేంద్రంలో నిర్వహించారు. రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు పాతూరు శ్రీనివాసరావు సంఘ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని రానున్న ఎన్నికల్లో రైతులు బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. రైతు వ్యతిరేక కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. మోటార్లకు మీటర్లు పెట్టే విధానాన్ని మానుకోవాలన్నారు. స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలన్నారు. కనీస మద్దతు ధర చట్టాన్ని తీసుకురావాలన్నారు. ఏక కాలంలో రుణమాఫీ చేయాలని, రుణ విమోచన చట్టానికై పోరాడాలన్నారు. 50 సంవత్సరాలు నిండిన రైతులకు నెలకు రూ. 5 వేల పెన్షన్ ఇవ్వాలన్నారు. తక్షణమే ఐకెపి సెంటర్ల ద్వారా రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కందగట్ల అనంతప్రకాష్, వైస్ చైర్మన్ పగడాల మట్టేష్, నాయకులు ఏసురత్నం, దాసరి సైదులు, పవన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త)

పేద ప్రజల కోసం జిల్లాలో వైద్య శిబిరాలలు ఏర్పాటు చేసి ఉచిత సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నాగం ఫౌండేషన్ సేవలు అభినందనీయమని బిజెపి జిల్లా ఇంచార్జి ప్రదీప్‌కుమార్ అన్నారు. నాగం ఫౌండేషన్ సహకారంతో భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా గురువారం పట్టణ మొబైల్ షాప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాగం మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి ఇలాంటి వైద్య శిబిరాలు ఇంకా ఎన్నో నిర్వహించి పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించాలని వారిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు గోలి మధుసూదన రెడ్డి, హాస్పిటల్ వైద్యులు డాక్టర్ సోంబాబు, శ్రావణ్‌కుమార్‌రెడ్డి, సందీప్‌గౌడ్, స ్వప్న, మొబైల్ అసోసియేషన్ అధ్యక్షులు కుకుడాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎండి అజీమ్, కోశాధికారి భాస్కర్, హాస్పిటల్ మేనేజర్ ఫకీర్ మోహన్‌రెడ్డి, బిజెపి నాయకులు తిరందాసు కనకయ్య, పల్లె ప్రకాష్, పల్‌రెడ్డి నరేందర్‌రెడ్డి, పాలకూరి రవి, శాంతిస్వరూప్ తదితరులు పాల్గొన్నారు.



## చౌటుప్పల్ మున్సిపాలిటీని మోడల్‌గా తీర్చిదిద్దుకుందాం : మున్సిపల్ చైర్మన్ రాజు

*చౌటుప్పల్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిదు ్దకుందామని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. స్థానిక 16వ వార్డుల్లోని చెరుకుబావి ప్రాంతంలో గురువారం మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీల్లో నెలకొన్న సమస్యలను ప్రజల నుంచి తెలుసుకుని వాటి పరిష్కారం కోసం కృషి చేయడం జరుగు తుందన్నారు. ప్రధానంగా తాగునీటి సమస్య, డ్రైనేజి కాలువల నిర్మాణం యుద్ధ ప్రాతిపధికన చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి



కానుగుల వెంటకయ్య, షాదీఖానా చైర్మన్ ఎండి.ఖలీల్, మాజీ పట్టణ అధ్యక్షులు ఊగుడు శ్రీనివాస్‌గౌడ్, చిలువేరు శ్రీశైలం, వీరమల్ల యాదయ్య తదితరులున్నారు. అదే విధంగా స్థానిక 17వ వార్డుల్లోని రిజిస్ట్రేషన్ కార్యాలయం వెనుక భాగంలోని కాలనీల్లో అంగర్ గ్రౌండ్ డ్రైనేజి కాలువ నిర్మాణ పనులను సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్‌గౌడ్, బండమీది మల్లేశంలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, చింతల ప్రభాకం ్రెడ్డి, చింతల మహిపాల్‌రెడ్డి, వెల్తురి జంగయ్య, కాసుల లక్ష్మయ్య, వేముల నర్సింహా, పసుల సురేష్, గంట్ల శంకర్‌రెడ్డి, గుజ్జుల శ్రీనివాస్‌రెడ్డి కాలనీ వాసులు తదితరులున్నారు.

## దేశంలో ప్రమాదకరంగా బిజెపి పాలన - సిపిఐ

*గరిడేపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త*

దేశంలో బిజెపి పాలన చాలా ప్రమాదకరంగా తయారైందని వచ్చే ఎన్నికల్లో బిజెపిని ఓడించి లౌకిక శక్తులను గెలిపించాలని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంక టేశ్వర్లు ప్రజలను కోరారు. సిపిఐ జాతీయసమితి పిలుపు మేరకు గరిడేపల్లిలో గురువారం ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు బిజెపి ప్రభుత్వం దేశంలో మతోన్మాదాన్ని పెంచి పోషిస్తు ప్రతి విషయంలో మతాన్ని బూచిగా చూపిస్తు అభివృద్ధి పేరుతో కాకుండ మతం పేరుతో ప్రజల ఓట్లు దండుకోవాలని చూస్తుందని వివరించారు. మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చుపెట్టి విభజన చేసి తద్వారా ఓట్లు పొంది శాశ్వతంగా దేశంలో అధికారం చెలాయించాలని చూస్తు అత్యంత ప్రమాదకరంగా మారిందన్నారు. బిజెపి మళ్లి అధికారంలోకి వస్తే ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని ప్రైవేటీకరణ చేసి అనిల్ అంబానీ, ఆదానీలకు కట్టబెట్టటం ఖాయమన్నారు. మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లీశ్వరీ





మాట్లాడుతు బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన అనంరతం మనువాద సిద్దాంతంతో పాలన చేస్తు మహిళలను ఒంటింటి కుందేళ్లగా మారుస్తున్నారని తెలిపారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ ఇవ్వకుండా బిజపి ప్రభుత్వం అడ్డుపడుతుందని ఆమె అన్నారు. సిపిఐ ఇంటింటి కార్యక్రమాన్ని సింగిల్ విండో చైర్మన్ బిఆర్ఎస్ నాయకులు వీరంరెడ్డి శంభిరెడ్డి సంఘీభావం తెలిపారు. బిజెపి ప్రభుత్వం చేస్తున్న నియంతృత్వ చర్యలను ప్రజలకు తెలిసేలా ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరిస్తు సిపిఐ పార్టీ మంచి కార్యక్రమం చేస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు త్రిపురం సుధాకర్‌రెడ్డి, మఠంపల్లి మండల సిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్య, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య, ఎడ్ల అంజన్‌రెడ్డి, నూకల రంగారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తాళ్ల తిరపయ్య, మచ్చా వీరస్వామి, ఏఐవైఎఫ్ మండల కన్వీనర్ పంగ సైదులు, షేక్ నబీసాబ్, పీరసాహెబ్, ఈశ్వరాచారి యాదయ్య, పోకల నర్సింహరావు, మైసయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు బొడ్డుపల్లి నరేష్, గుగులోతు అమృ, శేషయ్య, ఎడవెల్లి వెంకటమ్మ, ఆశ్రాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే సీఎం కేసీఅర్ ధ్యేయం

*తిరుమలగిరి సాగర్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:*

రైతుల సంక్షేమమే సీఎం కేసీఅర్ ధ్యేయమని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. గురువారం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో చిలుకాపురం, బోయగూడెం, కొంపెల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను అయన ప్రారంభించారు. అదేవిధంగా మేగ్యాతండా, శిల్గాపురం గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య, ఏకేపౌండేషన్ చైర్మన్ బీఅర్ఎస్ రాష్ట్ర నాయకులు కట్టెబోయిన అనిల్‌కుమార్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఐకేసీ సెంటర్లకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సూర్యభాష్యానాయక్, మండల ఎంపీపీ అంగోతు భగవాన్‌నాయక్, వైస్ ఎంపీపీ దిలీప్‌రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు శాగం రాఘవరెడ్డి, బీఅర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మన్యం రంజిత్‌యాదవ్, ఎస్టీసెల్ నాయకులు రవినాయక్, సర్పంచ్‌లు నెమలి



సుమత కష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, అల్లి పెద్దిరాజుయాదవ్, బొల్లెపల్లి రమణ రాజు, షేక్ రహీం, అనిల్‌కుమార్‌యాదవ్, లింగారెడ్డి, సత్యనారాయణరెడ్డి, జలంధర్‌రెడ్డి, వెంకన్న, గజ్జల శ్రీనివాసరెడ్డి, పోతుగంటి తిరుమల్, అంజిరెడ్డి, బుజ్జిసర్వం, బాలు, రవి, శ్రీను, కోటినాయక్, పంతు, బిచ్చ, కిరణ్, శ్రీను తదితరులు ఉన్నారు.

## ఐఎఫ్‌టియు మహాసభలను జయప్రదం చేయాలి

*గరిడేపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త*

ఈనెల 16నుంచి మూడురోజుల పాటు తిరుపతిలో జరిగే ఐఎఫ్‌టియు 7వ మహాసభలను కార్మికులందరు విజయవంతం చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు కామళ్ల నవీన్ కోరారు. మండలంలోని మర్రికుంట, గడ్డిపల్లిలో గురువారం మహాసభలకు సంబంధించిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు కార్మికవర్గం త్యాగాలతో సాధించుకున్న హక్కులను కాలరాయటానికి కే ంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిననాటి నుంచి కుట్రలు చేస్తుందన్నారు. కార్మిక వర్గాల హక్కులను జీవన ఉపాధిని పరిరక్షించే కర్తవ్యాలను రూపకల్పన చేసేందుకు ఈమహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల ఐక్యతను విచ్చిన్నం చేసే విషపూరిత రాజకీయాలు చేస్తుందని ఆరోపించారు. పాలకుల అప్రజాస్వామిక పాలన సాగిస్తుండటంతో కార్మికవర్గాల హక్కులతో పాటు వారి బ్రతుకులకు కూడా రక్షణలేని పరిస్థితి ఏర్పడటంతో ప్రజాస్వామిక వాతావరణం కుదించుకుపోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రమాదకర పరిసి ్థతులు ఏర్పడ్డ సమీక్షా కాలంలో జరుగుతున్న ఈమహాసభలను కార్మికులందరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రేగట్టి అరవిందు,చింతమల్ల అంజయ్య, నందిపాటి శ్రీను, సైదులు, నాగరాజు, లింగయ్య, జానకిరాములు, శేఖర్, గోపి, ఇటికల సుజాత, సైదమ్మ, చంద్రయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేకు తొత్తులుగా మారిన అధికారులు : సర్పంచు శికిలమెట్ల శ్రీహరి

*సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త*



భారత రాజ్యాంగ నిర్మాత డా॥బిఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అదికారికంగా నిర్వహిస్తున్న సందర్భంగా హైద్రాబాద్‌లో బిఆర్.అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి నారాయణపురం మండల కేంద్రానికి చెందిన సర్పంచు పేరు ఆహ్వాన జాబితాలో చేర్చక పోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని సర్పంచు శికిలమెట్ల శ్రీహరి వాపోయారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లా డుతూ దళిత, బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రజా ప్రతినిధులను ఆహ్వానించకుండా అగ్రవర్ణాలకు చెందిన ప్రజా ప్రతినిధులు కాని వారి పేర్లను ఆహ్వాన జాబితాలో చేర్చడం దళిత, బిసి సామాజిక వర్గాలకు తీరని అవమానం అన్నారు. అంబేద్కర్ కన్న కళలను సాకారం చేసే దిశగా అది ్కారులు పనిచేయాలి కానీ ఎమ్మెల్యేకు తొత్తులుగా వ్యవహారిస్తూ ప్రజా ప్రతినిధులు కాని వారి పేర్లను చేర్చడం దారుణమన్నారు. అవకతవకలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సిఎం కేసిఆర్ ఆవిష్కరించే 125 అడుగుల విగ్రహావిష్కరణకు దళిత, బహుజన ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని ఆయన కోరారు.

## మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో ఘనంగా వీడ్కోలు వేడుకలు

*చౌటుప్పల్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త*



విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో ఉన్నత క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని మాతృశ్రీ డిగ్రీ కళాశాల చైర్మన్ డా॥వి.సుకుమార్‌రెడ్డి అన్నారు. కళాశాలలో గురువారం ప్రధమ, ద్వితీయ సం.రాల విద్యార్థులు తృతీయ సం.ర విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్య సాధన వైపు అడుగులు వేయాలన్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ వేడుకల్లో కళాశాల సెక్రటరీ ఎం.సుభాష్‌రెడ్డి, డైరెక్టర్లు జి.శ్రీనివాస్, ప్రిన్సిపల్ బి.మహేందర్‌రెడ్డి, అధ్యాపకులు నాగ మల్లేశం, విద్యార్థులు తదితరులున్నారు.

## రెగ్యులర్ చేయాలంటు జూనియర్ కార్యదర్శుల వినతి

*గరిడేపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త*



నాలుగు సంవత్సరాలుగా గ్రామాల్లో ప్రతి పనిని పూర్తిస్థాయిలో విజయవంతం చేస్తు గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శు లను ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని గురువారం ఎంపిపి పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్, ఎంపిడివో వనజకు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు జూనియర్ పంచాయతీ కార్యదర్శుల విషయంలో ప్రభుత్వం కాలయాపన చేయకుండ రెగ్యులరైజ్ చేస్తు వెంటనే జివో విడుదల చేయాలని, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని ప్రభుత్వాన్ని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ పిరియడ్ పూర్తియిన సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.కార్యక్రమంలో ఎంపివో మౌలానా, సీనియర్, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్, పిఆర్‌టియు టిఎస్ ఆధ్వర్యంలో మార్కెట్ చైర్మన్ శ్రీధర్‌కు సన్మానం

నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 13 ప్రభాతవార్త



నేరేడుచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఇటీవల నియమితులైన నాగండ్ల శ్రీధర్‌ను లయన్ ్స క్లబ్, పిఆర్‌టియుటిఎస్ ఆధ్వర్యంలో వేరువేరుగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌ను పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఎడవెల్లి సత్యనారాయణరెడ్డి, మాజీ అధ్యక్షులు కొణతం సీతారాంరెడ్డి, పోరెడ్డి శ్రీరాంరెడ్డి, సుంకరి క్రాంతికుమార్, బట్టు మధు, కందిబండ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి చల్లా ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కర్రి సూర్య నారాయణరెడ్డి, రాచకొండ శ్రీనివాసరావు, లింగనబోయిన రామకృష్ణ, గుండా సత్యనారాయణ, మాశెట్టి సైదయ్య, చిత్రం విశ్వనాథ్, రంగారెడ్డి, కట్ట శ్రీనివాసరెడ్డి, ఉప్పల లక్ష్మారెడ్డి, శ్రీధర్, రవీందర్‌రెడ్డి, అశోక్, బీక్లా నాయక్, మాశెట్టి సైదులు, గోపనాయక్, సైదిరెడ్డి, గంగయ్య, నాగయ్య, పిఆర్‌టియు జిల్లా కార్యదర్శి ప్రసాద్, మండల నాయకులు వెంకటరెడ్డి, ఎం.సైదులు, రవి, గోప తదితరులు పాల్గొన్నారు.



## రైతులంతా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకోవాలి

- ఎంపిపి పద్మసైదేశ్వరరావు

మేళ్ళచెరువు ఏప్రిల్ 13 ప్రభాతవార్త



మండలకేం ద్రమైన మేళ్ళచెరువు, హేమ్లతండాలలో గురువారం ఐకెపి ధాన్యం కొనుగోలుకేంద్రాలను ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ రైతులంతా ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకొని మద్దతు ధర అయిన ఎ గ్రేడ్ రూ.2,060 లు, కామన్ గ్రేడ్ రూ.2,040 ఉపయో గించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి చాగంరెడ్డి పద్మగోవిందరెడ్డి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు షేక్ ఇమ్రాన్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ ముడెం రామలింగారెడ్డి, సర్పంచ్‌లు పందిళ్లపల్లి శంకరరెడ్డి, భూక్య బిక్షం, పిఎసిఎస్ చైర్మన్ కాకునూరు శంభిరెడ్డి, భూక్య టీకానాయక్, ఎంపిడిఓ మహ్మద్ ఇసాక్‌హుస్సేన్, ఏపిఎం శ్రీనివాస్, కృష్ణమోహన్‌తోపాటు ప్రజా ప్రతినిధులు, మహిళ సమాఖ్య సభ్యులు,అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## దాడి చేసిన నిందితునికి ఆరు నెలల జైలుశిక్ష

దామరచర్ల ఏప్రిల్ 13 ప్రభాతవార్త

దామరచర్ల మండలకేంద్రంలో మహిళపై దాడిచేసిన నిందితుడికి ఆరు నెలలు జైలుశిక్ష విధిస్తూ మిర్యాలగూడ ము న్సిఫ్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి ఆశాలత గురువారం తీర్పు వెల్లడించారు. వివరాలలోకి వెళితే దామరచర్ల మండల కేంద్రానికి చెందిన చంద్రగిరి రాములమ్మపై పలా న్గదు జిల్లా దాచేపల్లి మండలకేంద్రానికి చెందిన పగిడిపల్లి శ్రీ ను అనే వ్యక్తి 2016లో మార్చి 18న దాడిచేసి కత్తితో గాయపరచడంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా అప్పటిఎస్ఐ వీరరాఘవులు కేసు దర్యాప్తు చేసి నిందితుడిని కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసులో ఆరు నెలల సాధారణజైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పినట్లు కోర్టు కానిస్టేబుల్ యూనస్ తెలిపారు.

# దేశ సమగ్రతకు భంగం కలిగిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలి

- ప్రజాపోరు యాత్రలో గన్నా చంద్రశేఖర్

నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 13 ప్రభాతవార్త




దేశ సమగ్రతకు భంగం కలిగిస్తూ ప్రభుత్వరంగ సంస్థలను కార్పోరేట్‌లకు కట్టబెడుతూ దేశాన్ని దివాలా తీయిస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు వామపక్షం, ప్రగతిశీల, లౌకిక ప్రజాస్వామిక శక్తులు ఏకం కావాలని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్నా చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ఆయన గురువారం నేరేడుచర్లలో సిపిఐ ప్రజాపోరు యాత్రను ప్రారంభించిన సందర్భంగా మాటా్లడుతూ బిజెపికో హఠావ్, దేశ్‌కో బచావ్ నినాదంతో జిల్లాలో చేపట్టనున్న ఇంటింటికి సిపిఐ ప్రజాపోరు యాత్రలకు పార్టీ కార్యకర్తలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల అధ్యయనం చేయాలని కోరారు. మొదటి విడతగా ఈ యాత్రలను నేడు నేరేడుచర్లలో ప్రారంభించామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ మతతత్వ చర్యలు, ప్రభుత్వరంగ సంస్థల పర్యవేక్షణ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న ప్రజాపోరు యాత్రకు రాజకీయాలకతీతంగా కదలి రావాలని పిలుపునిచ్చారు. ఆకాశ న్నంటుతున్న ధరల భారంతో సామాన్యుడి బ్రతుకు భారంగా మారిందని, వంటగ్యాస్, ఇంధన ధరలతోపాటు నిత్యావసర వస్తువుల ధరలు పేదల జీవితాలను ఛిన్నాభిన్నం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ధరలను నియం త్రించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కమిటి సభ్యులు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళి పాళ ధనుంజయనాయుడు, కంబాల శ్రీనివాస్, గుండు వెంకటేశ్వర్లు, మండల, పట్టణ కార్య దర్శులు ఎల్లబోయిన సింహాద్రి, కత్తి శ్రీనివాసరెడ్డి, సిపిఐ నాయకులు రావులసత్యం, ఎ.లక్ష్మి, చిలకరాజు శ్రీను, ఉదర వెంకన్న, అంబటి భిక్షం, జానయ్య, అమరారపు పున్నయ్య, కనకయ్య, కటికోలవెంకన్న, కొండ అంజయ్య, రావుల ఉపేందర్, సోమగాని వెంకటేశ్వర్లు, గోరుగంతం శ్రీనివాస్, యల్లబోయిన వెంకన్న, ఆర్.భ్రమరాంబ, ఎం.నర్సమ్మ, మల్గిరెడ్డి జనార్ధనరెడ్డి, దైదుళ్ల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

మఠంపల్లి ఏప్రిల్ 13 ప్రభాతవార్త



రైతులు తమ ధాన్యాన్ని అమ్మేందుకు ఐకెపి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలనురైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి ముడావత్ పార్వతి అన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాలలో హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆదేశాల మేరకు భీల్యానాయక్‌తండా, వర్దాపురం, పెదవీడు గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలుకేంద్రాలను పలువురు అధికారులతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ధాన్యం అమ్ముకాలలో ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశ్యం తో ముఖ్యమంత్రి కెసిఆర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారని, కొను గోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని అ మ్మి మద్దతు ధర పొందాలని ఆమె అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో రైతు లను పట్టించుకోలేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పా టయ్యాక ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని విధాలా ఆదుకుంటున్నారని, దళారుల బారిన పడకుండా రైతు లు నేరుగా ఐకెపి కేంద్రాలలోనే ధాన్యంను అమ్మి మద్దతు ధర పొందాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జానకి రాములు, ఏపిఓ ఉమ, ఎంపిటిసి శౌరి, సర్పంచ్‌లు గోవిందు, బేబి, బచ్చలకూరి అఖిల, ఏపిఎం సా జన్య, ఏఓ శ్రీనివాస్, ఏఈఓ పవన్, యూనీ స్, కోటా నాయక్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బాబు, సిసి విజయ్‌కుమా ర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామినాథన్ కమీషన్ సిఫారసులు అమలు చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 13 ప్రభాతవార్త



అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భవించి దేశంలో 88 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జెండాలు ఆవిష్కరించారు. ఈ కార్య క్రమంలో భాగంగా హుజూర్‌నగర్‌లో యుపిఎస్ నెం.1 స్కూల్‌వద్ద జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రైతుసంఘం నాయకులు కంబాల శ్రీనివాస్, కొప్పోజు సూర్యనారాయణలు మాట్లాడుతూ డాక్టర్ స్వామినాథన్ కమీషన్ సూచనల మేరకు పంటకు అయ్యే ఖర్చుకు 50శాతం కలిపి మద్దతు ధరలను నిర్ణయించి అమలు చేయాలని కమీషన్ సూచించింది. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 2014, 2019 ఎన్నికలలో డాక్టర్ స్వామినాథన్ కమీషన్ సూచనలు అమలు చేస్తామని ఎన్నికల వాగ్దానం చేయడం జరిగిందని, నేటికి అమలు చేయడం లేదన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్రరైతు సంఘం సీనియర్ నాయకులు పోసుగుపాటి వాసుదేవరావు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పాలకూరి బాబు, దేవరం మల్లీశ్వరి, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, దొంతగాని సత్యనారాయణ, సోమగాని కృష్ణ, దేశబోయిన వెంకన్న, ఐక య్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నదీ పరివాహక పరిరక్షణ కోసం ప్రచార కార్యక్రమాలు

దామరచర్ల ఏప్రిల్ 13 ప్రభాతవార్త

ఉపాధి హామీ పథకంలో భాగంగా ఆజాదీ అమృత్‌మహోత్సవంలో భాగంగా నదీ పరివాహక ప్రాంతాల పరిరక్షణకోసం గురువారం మండలంలోని వాడపల్లిలో ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పెరుగుతున్న వాతావరణకాలుష్యాన్ని తగ్గించేందుకు, నదీ జలాల పరివాహక ప్రాంతాల పరిరక్షణ కోసం వృక్షమాల కార్యక్రమం ద్వారా మొక్కలను విరివిగా పెంచడానికి ముందస్తుగా స్థలాలను గుర్తించడం, మార్చి నుండి ఆగస్ట్ 5 వరకు మండలంలోని కృష్ణ, మూసీనది పరివాహక ప్రాంతాలను, అనువైన ప్రాంతాలను గుర్తించడం, గుంతలు తీయడం, మొక్కలు నాటడంపై నదీ పరివాహక గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేస్తూ అవగాహన కల్పిస్తూ ముందుకు వెళ్లాల్సిందిగా ఎంపిడిఓ కృష్ణమూర్తి అన్నారు. అవసరమైన నిధులను అంచనా వేయడం కోసం పరివాహక గ్రామమైన వాడపల్లిలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొందూటి మాధవిసిద్దయ్య, ఎంపిఓ మో సిన్ అలీ, ఏపిఓ నాగేశ్వరరావు, పంచాయితీ, ఉపాధి హామీ సిబ్బ ంది పాల్గొనా న్నరు.



# రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్ :ఎమ్మెల్యే బొల్లం





మోతె, ఏప్రిల్ 13, ప్రభాతవార్త: రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం మోతె మండలంలోని మామిళ్లగూడెం, విభలాపురం, రాంపురం తండా, బుర్కాచర్ల గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, రైతులు నాణ్యమైన ధాన్యాన్ని మార్కెట్‌కు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని ప్రతి ధాన్యం గింజను తెలంగాణ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ఏ గ్రేడ్ ధాన్యానికి 2060 రూ.లు, కామన్ గ్రేడ్ ధాన్యానికి 2040 రూ.లు మద్దతు ధర రైతులకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సైదులు, మాజీ ఎంపీపీ ఆరె లింగారెడ్డి, సొసైటి చైర్మన్ శ్రీధర్‌రెడ్డి, గూగులోతు శంకర్, శ్రీనివాస్‌రెడ్డి, కొండ వెంకన్న, శోభారాణి, కండక్టర్ వెంకన్న, బొజ్జు, ఎంపీటీసీ కవిత మహేందర్, సర్పంచులు, యల్లయ్య, వీరస్వామి, వెంకటేష్, ప్రభాకర్‌రెడ్డి, సాద్య, గుల్ల శ్రీను, దేవేందర్, టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణ సూర్యాపేట నుండి 24 బస్సులు



సూర్యాపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త: ఏప్రిల్ 14న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లో నిర్మించిన 125 అడుగుల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లా నుండి 24 బస్సులలో ప్రజలు బయలుదేరి వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ తెలిపారు. ప్రతి బస్సులో డ్రైవర్లను, ఒక లైజనింగ్ అధికారిని, పోలీస్ అధికారిని, విఆర్ఏ సిబ్బందిని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మండల కేంద్రంలో తహసీల్దార్ బ్రేక్ పాస్ట్‌తో పాటు, బస్సులో వాటర్ బాటిల్స్, ఫ్రూట్స్, స్నాక్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి బస్సులో 50 మంది వరకు ప్రజలు ఉంటారని, మొత్తం సూర్యాపేట నుండి 1200 మందిని తరలించడం జరుగుతుందని, వారందరికి ఎంట్రి పాసులు లైజనింగ్ అధికారి అందించాలని తెలిపారు. అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలు లంచ్, డిన్నర్‌లో నాణ్యమైన భోజన సదుపాయం చౌటుప్పల్ మండలంలోని దర్మోజీ గూడెంలో గల జయగార్డెన్స్ నందు కల్పించడం జరుగుతుందని, దేశంలోనే ఎత్తైన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ప్రజలు తరలింపు కోసం పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు, జెడ్‌పీటీ సీఈఓ సురేష్, డిఆర్‌డిఓ కిరణ్‌కుమార్, తాసిల్దార్ ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్‌లు, ఎంపీఓలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# త్వరగా పనులను పూర్తి చేయాలి: మున్సిపల్ కమీషనర్



నల్లగొండ టౌన్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త: నల్లగొండ పట్టణంలోని 25వ వార్డులో జరుగుతున్న డ్రైనేజి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లకు, అధికారులకు మున్సిపల్ కమీషనర్ డాక్టర్ కె.వి రమణాచారి సూచించారు. గురువారం పట్టణంలోని దేవరకొండ రోడ్డులో గంధంవారి గూడెం తదితర ప్రాంతాల్లో పర్యటించారు. జరుగుతున్న డ్రైనేజి నిర్మాణ పనులను పరిశీలించారు. నల్లగొండ పట్టణంలో జరుగుతున్న అభివృద్ది పనులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తానని అన్ని పనులు త్వరలో పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మార్చి నెల ముగిసిపోయిందని పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే చెల్లించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం 5 శాతం రాయితీ కూడా ఉందని ప్రజలు రాయితీని ఉపయోగించుకోవాలని కోరారు. పట్టణంలో పందుల బెడద కూడా ఎక్కువగా ఉందని వాటి నివారణ కోసం చర్యలు తీసుకుంటామని, కుక్కలకు ఫ్యామిలీ ప్లానింగ్ చేస్తున్నారని పేర్కొన్నారు. చెత్తను మున్సిపాలిటీ వాహనాలకు అందించాలని కోరారు. ఈ కార్య క్రమంలో వార్డు కౌన్సిలర్ ధనలక్ష్మి శ్రీనివాస్, ఈఈ రాములు, డీఈ వెంకన్న, అశోక్, నరసింహారెడ్డి, ఏసీపీ నాగిరెడ్డి, ఏఈ దిలీప్, ప్రవీణ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ముర్తుజా తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం



మర్రిగూడ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త: మునుగోడు నియోజకవర్గ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పనిచేస్తూ సమన్వయంతో సీనియర్ నాయకుల అండదండలతో కలిసి పనిచేద్దామని మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముద్దం నర్సింహ అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున పాల్వాయి స్రవంతి పోటీ చేసి కంచుకోటగా ఉన్న మునుగోడులో డిపాజిట్ కోల్పోవడం పట్ల కాంగ్రెస్ కార్యకర్తలు ఎనలేని నిరాశలో ఉండిపోయారన్నారు. సీనియర్ నాయకుల సహకారంతో టిపిసిసి ప్రధాన కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి సమన్వయంతో పార్టీ బలోపేతానికి కృషి చేసేందుకు కదలిరావాలని కోరారు. బహిరంగంగా పార్టీ కార్యకర్తలకు, కాంగ్రెస్ బలోపేతానికి సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. ఎక్కడో ఒక మూలకు ప్రెస్‌మీట్‌లు పెట్టి కార్యకర్తలను గందరగోళానికి గురి చేయవద్దన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సిరపంగి శ్రీనివాస్, మండల నాయకులు నక్క తిరపయ్య, బండి యాదయ్య, సిరపంగి ఆనందరావు, మాదగోని కృష్ణయ్య, దామెర జీవన్, కారింగు నర్సింహ, ఏరుకొండ రాము, కర్నాటి నాగార్జున్, నక్కా కిరణ్‌యాదవ్, కొట్టం శ్రీనివాస్, ఎండి నజీర్, పంతంగి సుధాకర్, కొలుకులపల్లి శంకర్, రాజునాయక్, యాదయ్య, ఇబ్రహీం, పోలే జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మర్రిగూడ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ వేదిక 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి సంఘ పతాకాన్ని ఆవిష్కరించారు. ఉపాధ్యాయులకు సంబంధించిన అనేక అంశాల్లో పోరాటాలు ఎంచుకుని వాటి ద్వారానే సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తుందన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, విద్యారంగ బలోపేతానికి యుటిఎఫ్ నిరంతరం పోరాడుతుందన్నారు. వేసవి సెలవుల్లోనే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ చేపట్టాలని, నూతన పిఆర్‌సి ఏర్పాటు చేయాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న మూడు డీఎలను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని, కెజిబివి ఉపాధ్యాయులకు మినిమమ్ స్కేల్ వర్తింపజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం. వెంకటేశ్వర్లు, యాదయ్య, భిక్షమయ్య, జనార్ధన్, సుందరయ్య, మంజుశ్రీ, సుధారాణి, శీనయ్య, సులేమాన్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## చంద్రమ్మ మృతి కుటుంబానికి తీరనిలోటు



పెన్‌పహాడ్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త: మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ బైరెడ్డి పెద్దమట్టారెడ్డి భార్య బైరెడ్డి చంద్రమ్మ అనారోగ్యంతో గురువారం మృతి చెందగా మృతదేహానికి రాష్ట్ర ఉన్నత విద్య మండలి సభ్యులు ఒంటెద్దు నరసింహారెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి జెడ్‌పీటీసీ మామిడి అనిత అంజయ్య ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాలులర్పించారు. చంద్రమ్మ లేని లోటు కుటుంబానికి తీరనిలోటని అన్నారు. కుటుంబానికి ప్రగాడ సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో గ్రామ సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు పొదిల నాగార్జున జిల్లా నాయకులు మామిడి అంజయ్య, తూముల ఇంద్రసేనారావు, సామ సురేందర్‌రెడ్డి, నారాయణరెడ్డి, షేక్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రమ్మ మృతి పట్ల నాయకుల సంతాపం




అనంతారం గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు కీర్తిశేషులు బైరెడ్డి పెద్ద మట్టరెడ్డి భార్య బైరెడ్డి చంద్రమ్మ(104) అనారోగ్యంతో బాదపడుతూ బుధవారం మృతి చెందగా గురువారం ఆమె మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేస్‌రెడ్డి, సూర్యాపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తూముల భుజంగా రావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్‌రావు, నాయకులు బచ్చుపల్లి నాగేశ్వరరావు, సామ సురేందర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, బెల్లంకొండ శ్రీరాములు, మామిడి మైసయ్యలు ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాలులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.

## దేవాలయాల నిర్మాణానికి దాతల సహకారం అభినందనీయం



పెన్‌పహాడ్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త: దేవాలయ నిర్మాణానికి దాతల సహకారం అభినందనీయమని గ్రామ సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు అన్నారు. గురువారం మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీ సీతారామచంద్రస్వామి దుర్గా మహేశ్వర దేవాలయం, నిర్మాణంకు అనంతారం గ్రామ నివాసి బైరెడ్డి లచ్చిరెడ్డి రాములమ్మ, వంగాల కోటిరెడ్డి శకుంతలమ్మ, వారి జ్ఞాపకార్థం బైరెడ్డి నాగార్జునరెడ్డి సతీమణి విజయమ్మ, 50116, 50116 రూపాయలు విరాళముగా దూపహాడ్ సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావుకు అందజేశారు. ఈ సందర్భంగా బైరెడ్డి నాగార్జునరెడ్డి జయమ్మ మాట్లాడుతూ దేవాలయానికి దాతలు ప్రతి ఒక్కరు సహకారం అందించాలని, దేవాలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరు బాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దొంగరి నాగయ్య, మల్లెపల్లి రామయ్య, ఆర్తి కేశవులు, బిట్టు కోటయ్య, ఆర్తి శ్రీనివాస్, మసనం మధుసుదన్, ముదిగొండ వీరయ్య, దూపాడు భక్తమండలి అధ్యక్షురాలు కీత సరోజినమ్మ, ప్రధాన కార్యదర్శి మల్లెపల్లి లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడ ఎస్ఐగా రంగారెడ్డి



మర్రిగూడ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త: మర్రిగూడ నూతన ఎస్ఐగా కె. రంగారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎస్ఐగా విధులు నిర్వహించిన హరీష్‌రెడ్డిని జిల్లా పోలీస్ కార్యాలయానికి అటాచ్ చేయడంతో ఆయన స్థానంలో నకిరేకల్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న రంగారెడ్డి బదిలీపై మర్రిగూడ ఎస్ఐగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు.

## ఐకేపి ధాన్యం కొనుగోలు కేంద్రాల ట్యాబ్ ఆపరేటర్‌లకు శిక్షణ

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:




ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యం విక్రయించిన పిదప రైతుకు సంబంధించిన వివరాలు ట్యాబ్ ఎంట్రీలో సకాలంలో ఖచ్చితమైన ఎంట్రీలు నిర్వహించాలని డిఆర్‌డిఓ కాళిందిని, డిఎస్ఓ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం టిటిడిసి నల్లగొండ నందు యాసంగి 2022 23 వరి ధాన్యం ఐకేపి కొనుగోలు కేంద్రములు నిర్వహణ నిమిత్తం ట్యాబ్ ఆపరేటర్‌లకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి శిక్షణా కార్యక్రమంలో రైతుల నుండి ఐకేపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ద్వారా కనీస మద్దతు ధరకు వరి ధాన్యం కొనుగోలు అట్టి మద్దతు ధర త్వరితగతిన రైతుల ఖాతాలో జమ అగుటకు చేయవలసిన ఖచ్చితమైన ఎంట్రీల మీద వారికి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డిఆర్‌డిఓ, డిఎస్ఓలు మాట్లాడుతూ రైతుల నుండి ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు, అట్టి దాన్యం ఎగుమతి సకాలంలో రైతులకు చెల్లింపులు జరుగు విధంగా తగు జాగ్రత్తతో నిర్వహించవలసినదిగా వారు ఆదేశించారు. ఈకార్యక్రమంలో పౌర సరఫరాల డియం నాగేశ్వర్‌రావు, అడీషనల్ డిఆర్‌డిఓ శ్రీమతి సరస్వతి, డిపిఎంలు ట్యాబ్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## అకస్మిక గుండెపోటుకు గురైన వ్యక్తులకు సకాలంలో సిపిఆర్ చేసినట్లయితే ప్రాణాలను కాపాడవచ్చు

### నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:



అకస్మిక గుండెపోటుకు గురైన వ్యక్తులకు సకాలంలో సిపిఆర్ (కార్డియో పల్మనరీ రిసోసియేషన్) చేసినట్లయితే ప్రాణాలను కాపాడవచ్చునని నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో లైఫ్ సేవింగ్ టెక్నిక్ విక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కంచర్ల భూపాల్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ప్రపంచవ్యాప్తంగా వచ్చిన కరోనా తరువాతనే ఈకార్డియాక్ అరెస్టులు ఎక్కువ అయ్యాయని ఆయన తెలిపారు. ఆహారపు అలవాట్లు మారి నేటి సమాజంలో ఎక్కువగా షుగర్, బిపిలు పెరిగి ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆయన వెల్లడించారు. ప్రజలు ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని డాక్టర్లను సంప్రదించి వారు సూచించిన ప్రకారము వ్యాయమం, నడకను విధిగా పాటించాలన్నారు. అదేవిధంగా డాక్టర్లు ఇచ్చే మందులను వాడుతూ పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యవంతంగా జీవించాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ఆదేశాల మేరకు ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు అకస్మిక గుండెపోటులను తగ్గించ డానికి సీపిఆర్ శిక్షణ ఇచ్చి ప్రాణాలను కాపాడడానికి కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. జిల్లాకలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఒక వ్యక్తికి అకస్మిక గుండెపోటు సంభవించినప్పుడు ప్రాథమిక చికిత్స లేదా అంబులెన్స్ వచ్చేలోపు సిపిఆర్ చేస్తూ ఆక్సీజన్ అందిస్తే ఒక ప్రాణాన్ని, అదేవిధంగా ఒక కుటుంబాన్ని కాపాడిన వారము అవుతామని ఆయన అన్నారు. అందుకే ప్రభుత్వము ప్రతి ఒక్కరికి సిపిఆర్‌పై అవగాహన పెంచుకోవడానికి శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అందులో భాగంగా ఇక్కడ వైద్య ఆరోగ్య శాఖ డిఆర్‌డిఓ మెప్మా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, పోలీస్‌శాఖ, రవాణా శాఖ, విద్యాశాఖలకు చెందిన కొంత మందికి శిక్షణ ఇచ్చి, వారి చేత మరికొంత మందికి శిక్షణ పొందేలాచర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. శిక్షణా కార్యక్రమంలో సిపిఆర్‌పై డిపిఓ జమిలుద్దీన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి శాఖల వారీగా బృందాలకు సిపిఆర్ చేసే విధానాన్ని డెమో ద్వారా చేసి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుష్బూగుప్తా, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, జిల్లా వైద్య అధికారి డాక్టర్ కొండల్‌రావు, జిల్లా ఉప వైద్య అధికారి డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో ఉపాధి పనులు కల్పించాలి : డిఆర్‌డిఓ కాళిందిని

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రతి గ్రామంలో ఉపాధి పనులు కల్పించాలని ఎంపిడిఓలను, ఎంపిఓలను, డిఆర్‌డిఓ కాళిందిని ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ నుండి ఎంపిడిఓలు, ఎంపిఓలు, ఏపిఓలతో జిల్లా పరిషత్ సీఈఓతో కలిసి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో లేబర్ మొబిలైజేషన్, నర్సరీలు, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, గ్రామపంచాయితీలోని సెగ్రిగేషన్ షెడ్ల నిర్వహణ, నీళ్ల ట్యాంకులు, మొక్కల సంరక్షణ తదితర అంశాలపై సమీక్షించారు. ప్రస్తుతము పనులు సీజన్ అయినందున షెడ్యూల్ ప్రకారం ఉపాధి పనులు కచ్చితంగా జరగాలని ఆమె తెలిపారు. చేసిన పనులకు మెజుర్మెంట్ చేయాలన్నారు. అదేవిధంగా పనులకు సంబంధించిన సమగ్ర వివరాలు కంప్యూటర్ ఆపరేటర్ చేత నమోదు చేయించాలని ఆమె కోరారు. గ్రామానికి సంబంధించిన పనుల వివరాలతో కూడిన ఒక ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. క్రీడా ప్రాంగణాలలో వడ్ల కుప్పలు పోయకుండా చర్యలు తీసుకోవాలని ఆమె తెలిపారు. విద్యార్థులకు పరీక్షలు పూర్తి కావస్తున్నందున పిల్లలు ఆడుకోవడానికి అనుగుణంగా క్రీడా ప్రాంగణాలు ఉండాలని ఆమె సూచించారు. కృష్ణానదిపరివాహక ప్రాంతాలలో మొక్కలు నాటడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె వివరించారు. జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి మాట్లాడుతూ నేడు ఏప్రిల్ 14వ తేదిన హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లో ఏర్పాటు చేసిన 125అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఎంపిక చేసిన వారందరికీ ఐడికార్డులను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఎంపిక చేసిన వారిని గ్రామం నుండి మండల కేంద్రానికి తరలించి నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లకు తగు సమాచారం అందించాలని ఎంపిడిఓలను కోరారు. లైజన్ ఆఫీసర్‌లు, పోలీస్ సిబ్బందికి బస్సుల వారిగా అప్పగించి అందరూ కలిసి సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అధికారులను కోరారు. ఎంపిక చేసిన స్థలాలలో మంచినీరు భోజన సదుపాయాలు కల్పించినట్లు ఆయన వివరించారు.

## రైతులకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం

### ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్, ఏప్రిల్13, ప్రభాతవార్త:




బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ మరియు నిమ్మ మార్కెట్, మంగళపల్లి గ్రామంలో పిఎసిఎస్, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన నాణ్యమైన ధాన్యాన్ని దళారులను ఆశ్రయించి నష్టపోకుండా ప్రభుత్వ ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రానికి నేరుగా తీసుకొచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ధాన్యంలో తేమ శాతం 17కు మించకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులకు అన్ని సంక్షేమ పథకాలకు అందిస్తూ రైతుల మన్ననలను పొందుతున్న ఏకైక ముఖ్యమంత్రి కేసిఆర్ అని కొనియాడారు. రైతులు ప్రభుత్వ కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ధాన్యాన్ని మద్దతు ధరకు విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రదీప్ రెడ్డి, కేతేపల్లి పిఎసిఎస్ చైర్మన్ బొళ్ల వెంకట్‌రెడ్డి, నకిరేకల్ పిఎసిఎస్ పల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి, నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, జెడ్పిటిసి మాధ ధనలక్ష్మినాగేష్‌గౌడ్, ఎమ్మార్వో ప్రసాద్, సీఈఓ వడ్డె నర్సయ్య, పిఎసిఎస్ ఏఎంసి తండు వెంకన్న గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నవీన్‌రావు, నకిరేకల్ పట్టణ అధ్యక్షులు సైదిరెడ్డి కౌన్సిలర్ మరియు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వర్గీయ బిపి మండల్ 41 వర్ధంతి

### పాల్గొన్న ఎమ్మెల్యే నోముల భగత్

గుర్రంపోడ్, ఏప్రిల్ 13, ప్రబాతవార్త:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు పట్టణం సీనీ స్క్వేర్ జంక్షన్ వద్దద గల డా. అల వెంకటేశ్వర్లు మరియు బిసి సంఘం ఆధ్వర్యంలో స్వర్గీయ బిపి మండల్ వర్ధంతి సందర్భంగా వారి కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, వైఎస్ఆర్‌పి ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, మాణిక్య వరప్రసాద్, ఎంపి బీద మస్తాన్ రావు, డిప్యూటి మేయర్ డైమండ్ బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి అబ్బిడి కృష్ణారెడ్డి, ఎంపిపి మంచికంటి వెంకటేశ్వర్లు, మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ గుంటక వెంకట్‌రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాదం సంపత్‌కుమార్, కర్ణ బ్రహ్మారెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు బహునుతల నరేందర్, రవి నాయక్, వైస్ ఎంపిపి వజ్జ ధనుంజయ, రాహుల్ యాదవ్, మెండే సైదులు యాదవ్, లెంకలపల్లి సంతోష్‌రెడ్డి, కె. మధు, ఒడ్డే రమేష్ బాబు, శివకుమార్ దాసరి, ఒంటేరు శ్రీనివాస్, కుమ్మరి క్రాంతి కుమార్ కేసని శంకర్‌రావు, నల్లకుకల శివరామకృష్ణ, ఆరాధ్యులు సాంభశివరావు, ఉప్పుటూరి పేరయ్య, కాంద్రు స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## బిజిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధితకుటుంబానికి రూ. 10వేలు ఆర్థిక సహాయం

నకిరేకల్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:

నకిరేకల్ మండలంలోని మంగలపల్లి గ్రామానికి చెందిన గాధరి గిరిబాబు ఇటీవలే అనారోగ్యంతో మరణించడం జరిగింది. సమాచారం తెలుసుకున్న గంగాధర్‌రావు తాను అందుబాటులో లేక పోవడంతో తనతండ్రి మరియు తన అనుచరులతో బాధిత కుటుంబానికి రూ. 10వేలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. పిల్లల విద్యకు సంబంధించి తను అండగా వుంటానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చితల శ్రీను, వార్డు సభ్యులు పెరుమాళ్ళ నాగయ్య, ఎస్ఎంసి చైర్మన్ గునగంటి సురేష్, ఎస్సీ సెల్ మండలనాయకులు బొల్లేద్దు లక్ష్మయ్య, మాజీ ఎంపిపి మర్రివెంకటయ్య, సందినేని కిషన్‌రావు, బచ్చుపల్లి వెంకట్రావు, కల్లేం ఈదయ్య, షేక్ మున్నీర్, చిలుముల శ్రీను మరియు బిజిఆర్ సైన్యం యువత పాల్గొన్నారు.



## జియంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో చలివేంద్రం

కేతేపల్లి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:



జియంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో చలివేంద్రంను కొర్లపహాడ్ టోల్‌ప్లాజ నందు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా అనిల్‌రెడ్డి ఎస్ఐ కేతేపల్లి, సతీష్ హెచ్ఓయు ఎన్ హెచ్ఏఐ, రమేష్ మేనేజర్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్, శ్రీనివాస్, నాగయ్య, రవితేజ, బలరాం, వాహనదారులు వాటర్ సౌకరర్యం కల్పించడం జరిగింది.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**వేములపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి పుట్టల సునీతకృపయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మొల్కపట్నం గ్రామపంచాయితీ సర్పంచ్ నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి అన్నారు. గురువారం వేములపల్లి మండల మొల్కపట్నం రావులపెంట లక్ష్మీదేవిగూడెం, ఆమనగల్లు గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సూచనలు పాటిస్తూ ఆరబెట్టిన ధాన్యాన్ని తీసుకొని వచ్చి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలన్నారు. ప్రభుత్వం రైతులు పండించిన చివరి గింజవరకు కొనుగోలు చేసి క్వింటాకు ధర ఏ గ్రేడుకు రూ.2060, బిగ్రేడ్ రూ.2040 మద్ధతు ధర చెల్లిస్తుందన్నారు. రైతులు రైతు పాస్‌బుక్, బ్యాంకు అకౌంటు, ఆధార్ కార్డు జీరాక్స్ కాపీలని తీసుకుని వచ్చి ధాన్యాన్ని విక్రయించాలని కోరారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపి పాదూరి గోవర్ధన్ శశిధర్ రెడ్డి, సర్పంచులు చెర్కుపల్లి కృష్ణవేణిసుమన్, వల్లంపట్ల ఝాన్సీ ప్రవీణ్, ఎంపిటిసిలు నంద్యాల శ్రీరాంరెడ్డి, మేక లలితరవి, ఉపసర్పంచ్



చెన్నబోయిన లక్ష్మమ్మ, సైదులు, ఏఓ రుషేంద్రమణి, ఎపిఓ అనోక్, సిసిలు చిరుమర్రి గోపినాథ్, రమణయ్య, సురేంధర్ రెడ్డి, ఎఈఓ స్వాతి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పేరాల కృపాకర్ రావు, కందుల నాగిరెడ్డి, పేరాల గురువారావు, కోల పాపయ్య, పేరాల రమేష్, మేక దేవరాజ్; పల్లా వెంకన్న, మద్దెనబోయిన శ్రీను, జానకిరెడ్డి, నిర్వాహకులు యమున రాధ యాదయ్య, కోలా కళమ్మ, నాగమణి, జయమ్మ, ఝాన్సీ, సుజాత, వెంకటరమణ, మంగమ్మ, లక్ష్మమ్మ, జయమ్మ, మాధవి, రేణుకతోపాటు రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవం

**మాడ్గులపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

ఆల్ ఇండియా కిసాన్ సంఘ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నాయకులు మద్దికుంట్ల దామోదర్‌రెడ్డి రైతు సంఘం జెండాను ఎగురవేశారు. అనంతరం జరిగిన సమావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దేవిరెడ్డి అశోక్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం సామాన్య, మధ్య తరగతి ప్రజలను రైతులకు మోసపూరితమైన హామీలు చేసి గద్దెనెక్కడం జరిగిందన్నారు. వ్యవసాయానికి ఆటంకంగా మారిన మూడు నల్లచట్టాలను తీసుకువచ్చి రైతాంగం మీద తీవ్రమైన ఒత్తిడిని తీసుకురావడానికి మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తు_ందన్నారు. పెట్రోల్; డీజిల్, వంటగ్యాస్ ధరలను పెంచి మధ్యతరగతి కుటుంబాల నడ్డివిరిచి వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించాలని విద్యుత్ సంస్కరణ బిల్లు తీసుకువచ్చి రాష్ట్రాల మీద బలవంతంగా రుద్దడం చేస్తుందని ఆరోపించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన కేంద్ర ప్రభుత్వం కేంద్ర వ్యవస్థలను,న్యాయవ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తుందని, గ్రపజా వ్యతిరేక



నిర్ణయాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకొని ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాలన చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎర్ర కన్నయ్య, రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దేవిరెడ్డి మల్లారెడ్డి, కొంచెం వెంకన్న, పుల్లెంల శ్రీకర్ చిట్టి శ్రీనివాస్‌రెడ్డి, ప్రకాశం రాంబాబు, రవీందర్ రెడ్డి, సలింద్ర తదితరులు పాల్గొన్నారు.

# వేములకొండను మండలంగా ఏర్పాటు చేయాలి

**వలిగొండ ప్రభాతవార్త:**

వలిగొండ మండలం వేములకొండ గ్రామ పంచాయతీని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని గత 256 రోజులుగా అఖిలపక్ష నాయకులతో కొనసాగుతున్న రీలే నిరాహార దీక్షకు బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు గూడూరు నారాయణరెడ్డి విచ్చేసి మద్దుతు తెలిపారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కి పూలమాల వేసి నివాళులర్పించారు. తదనంతరం నారాయణా రెడ్డి మాట్లాడుతూ.. వేములకొండ గ్రామానికి పక్కనే ఉన్న మత్స్యగిరి లక్ష్మీ నర్సింహ స్వామి ఆలయానికి లక్షలాది మంది భక్తులు వచ్చే పుణ్యక్షేత్రం అని, చుట్టుపక్కల గ్రామాల ప్రజలతో పాటు పక్క జిల్లా ప్రజలు దేవాలయనికి వస్తారని, మండలం ఏర్పాటు చేయడానికి కావలసిన అన్ని సౌకర్యాలు వేములకొండకి ఉన్నాయని, వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వేములకొండను మండలంగా ఏర్పాటు చేయాలని గూడూరు నారాయణరెడ్డి ప్రభుత్వానికి సూచించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి రోజుకు ఒక సారైనా అవసం నిమిత్తం వేములకొండకు వస్తూ పోతూ ఉంటారని, చుట్టుపక్కల గ్రామాలకు అన్ని విధాలుగా అన్ని సౌకర్యాలు కలిగిన వేములకొండ గ్రామాన్ని



నూతన మండలంగా ప్రకటిస్తే బాగుంటుందని, చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు అభిప్రాయడుతున్నారని, అఖిలపక్ష నాయకులు 265 రోజులుగా రిలే నిరాహారదీక్ష చేస్తున్న ప్రభుత్వం కానీ, స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పట్టించుకోకుండా ఉండడం సిగ్గుచేటని, వలిగొండ మండలాన్ని రెండు మండలాలుగా ఏర్పాటు చేయడంలో వేములకొండ గ్రామ పంచాయతీని నూతన మండలంగా చెయ్యడానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, వేములకొండ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కోరుకుంటున్నట్లు ఏకగ్రీవ తీర్మానం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు ఎలగందుల అంజయ్య, సర్పంచ్ బోడ లక్ష్మమ్మ బాలయ్య, ఉపసర్పంచ్ సత్తయ్య, ఎంపిటీసీ రాంరెడ్డి, బిఆర్ఎస్ అధ్యక్షుడు నగేష్, కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశం, బీజేపీ అధ్యక్షుడు శ్రీకాంత్, సీపీఐ యాదగిరి, బిజేపీ బూత్ అధ్యక్షులు శ్రీకాంత్, మహేష్, శక్తి కేంద్ర ఇంచార్జి నర్సిరెడ్డి, నాయకులు నవీన్, మచ్చేందర్ తదితరులు తెలిపారు.

# మిర్యాల సంత వేలం

**నూతనకల్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో ప్రతి ఆదివారం నిర్వహించే సంత వేలంపాటను 2023/24 సంవత్సరానికి గాను వేలంపాటను గురువారం నిర్వహించగా గ్రామానికి చెందిన పెద్దింటి గణేస్ అత్యధికంగా 14 లక్షల 60 వేలకు వేలం పాట పాడి సంత హక్కులను తన సొంతం చేసుకున్నట్లు సర్పంచ్, పీఎసీఎస్ చైర్మన్ కనకటి సునీత వెంకన్నలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జక్కి పరమేస్, ఉపసర్పంచ్ మన్యం రమేష్, దేవాలయ కమిటీ చైర్మన్ కనకటి పల్ల వెంకన్న, కనకటి పెద్ద వెంకన్న, శ్రవణ్, శ్రీకాంత్, నగేష్, శంకర్, సైదులు, పంచాయితీ కార్యదర్శులు, వేలం పాట దారులు, గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.



# యాదవుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

**తుంగతుర్తి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:**



యాదవుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంపీపీ గుండగాని కవితా రాములుగౌడ్, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్యలు అన్నారు. గురువారం మండల కేంద్రంలో యాదవ సంఘం ఆద్వర్యంలో ప్రభుత్వం రెండవ విడత గొర్రెల పంపిణీ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్ చిత్రపటానికి, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మాట్లాడారు. యాదవులను ఆర్థికంగా బలోపేతం చేసినందుకు ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. యాదవులు గొర్రెల పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అద్యక్షులు గోపగాని శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ గోపగాని రమేష్‌గౌడ్, దేవాలయ చైర్మన్ ముత్యాల వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్ సూరయ్య, ఉప్పుల నాగమల్లు, వీరబోయిన రాములుయాదవ్, తుంగతుర్తి గ్రామశాఖ మాజీ అద్యక్షులు కొమ్మ లింగయ్య, గంగరాజు, ఉప్పుల లింగయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ అంధత్వ నిర్మూలన ప్రభుత్వం లక్ష్యం

**చింతపల్లి,ఎప్రిల్13,ప్రభావార్త:**



సంపూర్ణ అంధత్వ నిర్మూలన ప్రభుత్వ లక్ష్యం అని కిష్టారాయినిపల్లి సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు.గురువారం చింతపల్లి మండలం కిస్టారాయినిపల్లి గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవలని అన్నారు.భౌతికంగా చూపు కోల్పోయినవారికి తిరిగి ప్రసాదించడానికి చేపట్టిన కార్యక్రమమే కంటివెలుగు అని అన్నారు. మానవ శరీరంలో అన్నిటికంటే కళ్ళు ప్రధానమని తెలిసికూడా నిర్లక్ష్యం వహిస్తూ శాశ్వతంగా చూపుకోల్పోతున్న లక్షలాదిమందిని చైతన్యపరిచి ఆదుకోవాలనే ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచననుండి పుట్టిందే కంటివెలుగ కార్యక్రమం అని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ చేపట్టిన కంటివెలుగు కార్యక్రమం ప్రపంచంలేనే ఎక్కడా లేదన్నారు. తమకు చూపు తక్కువైందని తెలిసికూడా ,ఆసుపత్రికి వెళ్ళడానికి నిర్లక్ష్యం వహిస్తున్నారని వారికోసమే నేరుగా ఆ పట్టణ గ్రామాల్లోకి వెళ్లి శిభిరాలు ఏర్పాటుచేయాలనే నిర్ణయం తీసుకున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## 18క్వింటాల్ రేషన్ బియ్యం పట్టివేత, కేసు నమోదు

**వేములపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**



రేషన్ బియ్యం సేకరించి నిల్వ ఉంచారనే విశ్వసనీయ సమాచారం అందుకున్న ప్రత్యేక పోలీసులు గురువారం దాడిచేసి 18 క్వింటాల్ రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు వేములపల్లి ఎస్ఐ ఎన్.శ్రీను తెలిపారు. మాడ్గులపల్లి మండలం పాములపాడు గ్రామానికి చెందిన చింతకాయల నాగయ్య సమీప గ్రామాల నుంచి రేషన్ బియ్యం సేకరించి నిల్వచేసిన విషయం తెలుసుకున్న స్పెషల్ పోలీసులు దాడులు చేసి అక్రమంగా నిల్వ ఉంచిన 18క్వింటాల రేషన్ బియ్యాన్ని సీజ్ చేసి గ్రామ పంచాయితీ ట్రాక్టరులో పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగిందన్నారు. నిందితునిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# తొండ గ్రామంలో వడదెబ్బపై అవగాహన కార్యక్రమం

**తిరుమలగిరి 13 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో ప్రజలకు వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత మాట్లాడుతూ వడదెబ్బ లక్షణాలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఉదయం 10 గంటల లోపు సాయంత్రం 4 గంటల తర్వాత పనికి వెళ్లాలని సూచించారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఓఆర్ఎస్ డిపోలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వడదెబ్బ లక్షణాలు జ్వరం, శరీర ఉష్ణోగ్రతను 102 ఎఫ్ తలనొప్పి, చెమటలు పట్టడం, రక్తపోటు, బి.పి తగ్గుట కండ్లు తిరిగి మూర్చ పోవుట, కడుపులో తిప్పడం, నీళ్ల విరేచనాలు మొదలగు లక్షణాలు ఉంటాయని తెలిపారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు తలకు రుమాలు కట్టడం, చేతి రుమాలు, టోపి పెట్టడం, తెల్లని దుస్తులు ధరించడం, నిమ్మరసం, కొబ్బరి నీళ్ల మజ్జిగ పానీయాలు తీసుకోవాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో డా.వందన, సిహెచ్ఓ బిచ్చునాయక్, సూపర్‌వైజర్ స్వరూపకుమారి, పంచాయతీ కార్యదర్శి యాకుబ్‌రెడ్డి, ఏఎన్ఎం మాధవి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వెలిశాలలో టి.బి, క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు

**తిరుమలగిరి 13 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండలంలోని వెలిశాల గ్రామంలో టి.బి, క్షయ వ్యాధి గ్రస్తుల కోసం గురువారం నాడు వీధివీధిన ప్రజల వివరాలు అడిగి తెలుసుకున్నారు. భారతదేశంలో 2025 నిర్మూలనే లక్ష్యంగా టి.బి, క్షయ రహిత సమాజం కోసం పాటు పడాలని డా.వందన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటగా ఎవరైన టి.బి వ్యాధి బారిన పడినట్లయితే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలన్నారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి ఆసుపత్రులలో ఉచితంగా పరీక్షలు చేసి మందులు ఇస్తారని చెప్పారు. మందులు వాడితే జబ్బు పూర్తిగా నయమవుతందని ఆమె తెలిపారు. అనుమానితులు 12



మందికి తెమడ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ బిచ్చునాయక్, నాగరాజు, వెంకటమ్మ, ఆశా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# యుటిఎఫ్ ఆవిర్భావ ఉత్సవాలు

**తిరుమలగిరి 13 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ తిరుమలగిరి మండలశాఖ ఆధ్వర్యంలో యుటిఎఫ్ కార్యాలయంలో ఆవిర్భావ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలశాఖ అధ్యక్షుడు చల్లగుండ్ల సోమయ్య అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడక ముందు ఏపి యుటిఎఫ్‌గా కొనసాగి తెలంగాణ ఏర్పడిన తర్వాత టిఎస్ యుటిఎఫ్‌గా ఆవిర్భవించి గురువారం నాటికి పది సంవత్సరాల సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ జెండా ఆవిష్కరించి ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. సామాజిక స్పృహ అనే నినాదంతో మా సంఘం పనిచేస్తుందని చదవాలి చదివించాలి సమాజానికి సేవా చేయాలి సమాజ సేవా అనే నినాదంతో ముందుకు పోతుందన్నారు. టిఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయుల సమస్యల పట్ల, పెండింగ్‌లో ఉన్న టిఏ, మోడల్ స్కూల్ బదిలీలను వెంటనే పరిష్కరించాలని కోరారు. జిల్లా కార్యదర్శి



సోమయ్య, గౌరవాధ్యక్షులు మారయ్య, మండల ప్రధాన కార్యదర్శి వి.ఎల్.ఎన్.చారి, వెంకటయ్య, ఎల్లయ్య, హీరునాయక్, యాదయ్య, నాగు, నాగార్జున, కాకి వెంకటయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు ప్రారంభం

**తిరుమలగిరి 13 ప్రభాతవార్త**



మహాత్మ గాంధీ జాతీయ ఉపాధిహామి పథకం నిధుల నుండి 5 లక్షల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణానికి గురువారం ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఉపాధిహామి పథకం నిధుల నుండి మంజూరైన 5 లక్షల రూపాయలతో నూతన సిసి రోడ్లు ప్రారంభించడం జరిగిందన్నారు. అందరి సహకారంతో గ్రామపంచాయతిని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. జడ్పిటిసి దూపటి ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అంజలి, వైస్ ఎంపిపి సుజాత, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, ఎంపిటిసి జమ్మిలాల్, పంచాయతి కార్యదర్శి సరిత, వార్డు మెంబర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**తిరుమలగిరి 13 ప్రభాతవార్త**



తిరుమలగిరి మండలంలోని కెఆర్‌కె తండా గ్రామపంచాయతి పరిధిలో గురువారం నాడు ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యమైన ధాన్యం తీసుకవచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని ఆమె సూచించారు. తాలు, మట్టి పెల్లలు లేకుండా నాణ్యమైన ధాన్యం తీసుకవచ్చి ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ 2060, బి గ్రేడ్ 2040 పొందాలన్నారు. మధ్య దళారులను నమ్మి రైతులు మోజపోవద్దని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, జడ్పిటిసి దూపటి అంజలి, వైస్ ఎంపిపి సుజాత, ఎంపిటిసి జమ్మిలాల్, ఏపిఎం సైదయ్య, పంచాయతి కార్యదర్శి సరిత, వివోఏలు, రైతులు తదితరులు ఉన్నారు.

## ప్రతి కార్మికుడు ప్రమాదబీమా చేసి ధీమాగా ఉండాలి

**తుంగతుర్తి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:**



ప్రతి కార్మికుడు తప్పనిసరిగా ప్రమాద బీమా చేసి దీమాగా ఉండాలని భారత సమితి కార్మిక విభాగం నియోజకవర్గ అధ్యక్షులు గౌడు చర్ల సత్యనారాయణగౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు మల్లెపాక దేవయ్య ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన సంఘటిత కార్మిక ప్రమాదబీమా 6 లక్షల 30 వేల రూపాయలను అతి త్వరలో వారి కుటుంబ సభ్యులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే సహాయ సహకారాలను వారి కుటుంబ సభ్యులకు అందించి అన్ని విధాలా ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు మల్లెపాక రాములు, బీఆర్ఎస్‌కేవీ నాయకులు, సోమేస్, జలేందర్, యాదగిరి, వీరయ్య, ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**అర్వపల్లి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:**



దిశ గ్రామీణ అభివృద్ధి సంస్థ, ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 139వ జయంతి వేడుకలు నల్గొండలోని మహిళా కళాశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దిశ గ్రామీణ అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ గొల్లబోయిన అంబేద్కర్ ఆధ్వర్యంలో రాజ్యాంగం కింద కల్పించిన ప్రాథమిక హక్కులు, విధులు అనే అంశంపై తెలుగు, హిందీ, ఇంగ్లీష్ బాషల్లో వ్యాసరచన నిర్వహించారు. అంబేద్కర్ హోస్ మై రోల్ మోడల్ వై అనే అంశంపై వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు డిస్ట్రిక్ లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ దీప్తి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం జై భీమ్ సినిమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ కె. దేవ వాణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి. జ్యోతి, సరిత, శైలజ, వనజ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల పంపిణీ పారదర్శకంగా నిర్వహించాలి

## ఎంపీపీ మన్నే రేణుక



**అర్వపల్లి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెండో విడత గొరెల పంపిణీ పారదర్శకంగా నిర్వహించాలని ఎంపీపీ మన్నే రేణుక లక్ష్మీ నర్సయ్యయాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో రెండో విడత గొర్రెల పంపిణీ, నర్సరీలలో మొక్కల పెంపకం గురించి నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. హరితహారంలో మొక్కలను విరివిగా పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడి రామారావు, తాసిల్దార్ యాదగిరిరెడ్డి, పశువైద్యాదికారి డాక్టర్ అర్జున్, ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

*శాలిగౌరారం 13 ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని బిజెపి తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ కాపా రవికుమార్ అన్నారు. గురువారం బిజెపి మండల పార్టీ కార్యాలయంలో మండల శక్తి కేంద్ర ఇన్‌చార్జిల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ప్రపంచంలోనే దేశం అన్ని రంగాల్లో ముందంజలో ఉందని అన్నారు. పార్టీ కార్యకర్తలంతా ఒక తాటిపై ఉండి రేపటి ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల విజయం కోసం సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జమ్ము రమేష్, సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబా, కో కన్వీనర్ కూరాకుల వెంకటేశ్వర్లు, మండల నాయకులు తుల వెంకటేశ్వర్లు, బోడ రాజు, మాదగోని కిష్టయ్య, మాదగోని మురళి, అయితగోని గణేష్, తోట వినోద్, చాడ శ్యామ్, సుందర్‌రెడ్డి, రాచమల్ల



శ్రీనివాస్, చిప్పలపల్లి అంజయ్య, ఎస్.కె.సయ్యద్, తోట యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ వార్షికోత్సవ కృతజ్ఞత ఆరాధన వేడుకలు

*నాగారం 13 ప్రభాతవార్త*

చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా కరీంనగర్ డయాసిస్ ఫణిగిరి గ్రూప్ చర్చ్ కౌన్సిల్‌లోని ఫణిగిరి పాస్టేట్ పరిధిలో గల వర్ధమానుకోట గ్రామంలోని సిఎస్ఐ మార్క్ దేవాలయ 26వ వార్షికోత్సవ కృతజ్ఞత ఆరాధన వేడుకలు వైభవంగా గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ అధ్యక్ష మండల బిషప్ ది.రైట్.రెవ.డా.ప్రొపె.రూబెన్ మార్క్ మరియు ప్రిస్కిల్లా పరిమళా రూబెన్ మార్క్ పాల్గొని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి ఆనందోత్సాహాల మధ్య వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కాక్యక్రమంలో రెవ.అమృతరావు, గ్రూప్ చైర్మెన్ రెవరెండ్ పురుషోత్తం, రెవ.రత్నాకర్, స్థానిక సంఘ కాపరి వినిల్‌జాయ్, గ్రూప్ సెక్రటరి కడారు సోమయ్య, ప్రభాకర్, ఫాస్పేట్ సెక్రటరి చింతపల్లి విజయ్, యూత్ సెక్రటరి లాజర్, ట్రెజరర్ జక్కుల రాజు,



సెక్రటరి, గ్రామ సంఘ సభ్యులు జజుల సామిల్, కర్ణాకర్, సుదర్శన్, భిక్షం, సత్తయ్య, సుధాకర్, రవి మరియు సంఘ మహిళలు, వివిధ గ్రామాల క్రిస్టియన్ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

## -సీపీఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు

*గుండాల ప్రభాతవార్త:*

మండలంలో యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సీపీఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వరి కోతలు ప్రారంభమై 20 రోజులు కావస్తున్నా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు విధిలేని పరిస్థితిల్లో దళారులకు క్వింటాలుకు రూ.1600 అమ్ముకొని ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఆకాల వడగండ్ల వర్షాలతో పంట నష్టపోయిన రైతులు మరింత నష్టపోకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఇపపటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే కొనుగోలు కేంద్రాలు



ప్రారంభించి కల్లాల వద్ద నీడ కోసం టెంటు, తాగునీరు సౌకర్యాలు కల్పించి, గోనె సంచులు, కాంటాలు ఏర్పాటు చేయాని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పోతరబోయిన సత్యనారాయణ, అంజయ్య, ఎండి.ఖలీల్, బత్తిని బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు చేసి రైతులను వెంటనే ఆదుకోవాలి

*మోత్కూరు, ప్రభాతవార్త :*



బిజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ కడియం రామచంద్రయ్య ఆధ్వర్యంలో మోత్కూరు మార్కెట్ యార్డ్‌ను సందర్శించి రైతులను కలిసి రైతు సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రామచంద్రయ్య మార్కెట్ అండ్ ఐకేపీ సెంటర్లలో రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అలాగే రుణమాఫీని వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల ఇంచార్జ్ గౌరు శ్రీనివాస్, బిజేపీ మోత్కూరు మున్సిపల్ శాఖ అధ్యక్షులు బయ్యని రాజు, సజ్జనం మనోహర్, కిసాన్ మోర్చా అధ్యక్షులు నల్ల మాసిరెడ్డి, పోచం సోమయ్య, కన్నెబోయిన కృష్ణయాదవ్, సొల్లేటి నరేష్, చేకూరి మల్లేష్, వంగాల శ్రీను, కందుకూరి ప్రకాష్, నల్లపోగుల వెంకన్న, మధుసూదన్‌రెడ్డి, జీనుకాల మల్లయ్య, గుంటి సతీష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమానికి ఆదరణ పెరుగుతుంది

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



కంటి వెలుగు కార్యక్రమానికి ప్రజలలో రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్ అన్నారు. తుర్కపల్లి మండలంలోని ధర్మారం గ్రామంలో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని జెడ్పీవైస్ చైర్మన్ బిక్కు నాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజాలల్లో వెలుగులు నింపుతున్నాయని అన్నారు. ఈ అవకాశాన్ని మండలం గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాలోత్ మంగత్త నాయక్, రైతుబంధు మండల కన్వీనర్ శెట్టి నాయకులు, డాక్టర్ ప్రశాంత్, వైద్య కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి.రాజయ్య, ఏఎన్ఎం పద్మావతి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జానారెడ్డిని పరామర్శించిన మండల నాయకులు

*వేములపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త*



మాజీమంత్రి కుందూరు జానారెడ్డి అస్వస్థతకు గురై అపోలో ఆస్పత్రిలో చేరి వైద్యఆరోగ్య పరీక్షలు చేయగా జానారెడ్డి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలుసుకున్న వేములపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పిసిసి సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య ఆధ్వర్యంలో గురువారం హైదారాబాద్ అపోలో ఆస్పత్రికి వెళ్లి జానారెడ్డిని కలిసి పరామర్శించారు. కార్యకర్తలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తన ఆరోగ్యం నిలకడగా ఉందని త్వరలోనే మిర్యాలగూడకు వచ్చి అందరిని కలుసుకుంటానని అన్నట్లు తెలిపారు. జానారెడ్డిని కలిసిని వారిలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు కండిమల్ల లక్ష్మారెడ్డి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షుడు తంగెళ్ల సత్తిరెడ్డి, ఎస్‌సి సెల్ అధ్యక్షుడు పుట్టల వెంకన్న, కొమ్ము, మిర్యాలగూడ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బసవయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది

*నాగారం 13 ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు అన్నారు. గురువారం నాగారం మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు తల్లి మరణించగా ఆయన కార్యకర్త కుటుంబాన్ని సందర్శించి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో పిఏసిఎస్ చైర్మెన్ యానాల ఇంద్రసేనారెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఈదుల రమేష్‌చంద్ర, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యలమకంటి సోమయ్య, జటంగి సతీష్, శ్రీను, నరేష్, సాయికుమార్, సోమలింగం, నాగరాజు, యాకస్వామి తదితరులు ఉన్నారు.

## ఈ నెల 16న ఆదర్శ పాఠశాలల ప్రవేశ పరీక్ష

*నాగారం 13 ప్రభాతవార్త*

నాగారం మండల పరిధిలోని పసునూరు ఆదర్శ పాఠశాల 2023-2024 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతిలో 100 సీట్లకు, 7,8,9,10 తరగతుల్లోని మిగిలి ఉన్న సీట్లకు గాను ప్రవేశ పరీక్ష ఈ నెల 16వ తేదిన ఆదర్శ పాఠశాల నందు నిర్వహించనున్నట్లు తెలిపారు. 6వ తరగతి ప్రవేశ పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మిగిలి తరగతులకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు పరీక్షకు ఒక గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ కె.రమేష్‌కుమార్ తెలిపారు.

## నెంబర్ ప్లేట్‌లు లేకుండా వాహనాలు నడపొద్దు

*వలిగొండ, ప్రభాతవార్త :*



నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనదారులు వాహనాలను నడపవద్దని ఎస్సై పెండ్యాల ప్రభాకర్ వాహనదారులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని రెడ్లరేపాక గ్రామానికి వెళ్ళే చౌరస్తాలో వాహనాలను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. నెంబర్ ప్లేట్లు, డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా చూసుకోవాలని, ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు.

# ఆటో వృత్తిపై ఆర్‌టిసి జులుం నశించాలి

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

ఆటో నడుపుకుంటూ జీవనం గుడుపుతున్న డ్రైవర్లపై ఆర్‌టిసి చేస్తున్న జులుంకు ఆర్‌టిఏ అధికారులు మద్దతు తెలుపకుండా ఉండాలని, ఒకరి వృత్తిని మరొకరు ఆటంకపరచడం చట్టవిరుద్ధమని, వీటన్నింటి నుండి ఆటో డ్రైవర్లను కాపాడాలని ప్రజాపోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట స్వామి, మాజీ జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, సిఐటియు నాయకులు చింతపల్లి బయ్యన్నలు డిమాండ్ చేశారు. గురువారం నార్కట్‌పల్లి పట్టణంలో ఆటో డ్రైవర్ల యునియన్‌లతో కలిసి ఊరేగింపు నిర్వహించి డిఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మాట్లాడారు. డిపో డిఎంతో ఆర్‌టిసి కలిగించే ఇబ్బందులను డిఎం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని రకాల రోడ్డ పన్నులను కడుతూ అనేక ప్రైవేటు ఫైనాన్స్‌ల వద్ద అప్పులు తెచ్చి చదువుకున్న యువత నడుపుతున్న ఆటో వృత్తిపై ఆర్‌టిసి మరియు ఆర్‌టిఏలు సహకరించవద్దని కోరారు. అధికారులు వైఖరి మార్చుకోవాలని లేదంటే చట్టపరమైన చర్యలతో పాటు ఆర్‌టిఏ ముందు కూడా నిరసన తెలుపుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్స్ యునియన్ నాయకులు చెర్కుపల్లి శ్రీనివాస్, మంద యాదయ్య, మహమ్మద్ జానీ, రమేశ్, రుద్రాక్షి యాదయ్య మరియు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

తెలంగాణలో ప్రతి కులాన్ని, వర్గాన్ని ఒకే విధంగా ఆదరించే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఆదర్శం అని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య, జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డిలు అన్నారు. గురువారం నార్కట్‌పల్లి మండలంలోని నెమ్మాని గ్రామంలో రూ. 25 లక్షల వ్యయంతో నిర్మించనున్న పలు సిసి రోడ్డు పనులను, రూ. 20 లక్షలతో నిర్మించనున్న ఎస్సీ కమ్యునిటీ హాల్, పద్మశాలి భవన నిర్మాణ పనులను, రూ. 5 లక్షలతో నిర్మించనున్న బిసి కమ్యునిటీ హాల్ పనులను వారు ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు వారి వారి అవసరాలమేరకు సౌకర్యాలను కల్పిస్తూ అందరి అభివృద్ధికి తోడ్పడుతున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని అన్నారు. గ్రామంలో ఎక్కడ కూడా మట్టి రోడ్డు లేకుండా అభివృద్ధి పరిచేందుకు ప్రణాళికలు చేపడుతున్నామని అన్నారు. ఇప్పటికే మండల అభివృద్ధికి అనేక నిధులు కేటాయించేలా చేశామని, మరిన్ని నిధులు తేవడానికి కూడా సిద్ధమని ఆయన అన్నారు. నెమ్మానిలో పద్మశాలి భవనం ఏర్పాటుకు నిధులు కేటాయించి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసినందుకు గాను పద్మశాలి సంఘం నాయకులు కేమా పరమేశ్ మరియు సంఘ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ వారు నేసిన దండలు, శాలువాలతో సన్మానించారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తమ గ్రామంలో చేస్తున్న అభివృద్ధికి పనులకు గాను స్థానిక సర్పంచ్ గంట నర్సిరెడ్డి వారికి కృతజ్ఞతలు తెలుపుతూ తమ గ్రామ సర్వతోముఖాభివృద్ధికి మరింతగా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



# దేశానికే ఆదర్శం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల అభ్యున్నతికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు దేశానికే ఆదర్శమని నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యలు అన్నారు. గురువారం నార్కట్‌పల్లి పట్టణంలో కోటి రూపాయలతో సిసి రోడ్డు పనులు, డ్రైనేజీల నిర్మాణాల కోసం శంకుస్థాపన చేసి మాట్లాడారు. రాష్ట్ర రాజధానికి, జిల్లా హెడ్‌క్వార్టర్‌కు మధ్యలో ఉన్న నార్కట్‌పల్లి మండలాన్ని వేగవంతంగా అభివృద్ధి పరిచేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఇటీవలి పట్టణ అభివృద్ధి కోసం రోడ్డు వెడల్పు కొసం 16 కోట్ల రూపాయలను మంజూరు చేయించి త్వరలో పనులను ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. రోడ్డు వెడల్పుతో పాటు సెంట్రల్ లైటింగ్‌ను కూడా ఏర్పాటు చేసి నార్కట్‌పల్లిని మహానగరాలకు ధీటుగా అందంగా తీర్చిదిద్దుతామని, అదే విధంగా మండల కేంద్రంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడానికి ఇంకా నిధులు కూడా తెచ్చేందుకు ముఖ్యమంత్రిని సంప్రదిస్తామని అన్నారు. నియోజకవర్గంలో కోట్ల రూపాయలతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో చేపడుతున్నామని అన్నారు. కార్యక్రమంలో నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, ఎంపిటిసిలు పుల్లెంల ముత్తయ్య, దుబ్బాక పావని శ్రీధర్, చిరుమర్తి యాదయ్య, ఉపసర్పంచ్ సిరిపంగి స్వామి, కోఆప్షన్ సభ్యులు వాజిద్ అలీ, వార్డు సభ్యులు , మండల పార్టీ కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి, పట్టణ కార్యదర్శి ప్రజ్ఞాపురం రామకృష్ణ, మండల యువత అధ్యక్షులు పుల్లెంల వెంకన్న, పట్టణ అధ్యక్షులు నడింపల్లి నరేశ్, మండల ముఖ్య నాయకులు మట్టిపల్లి రాజు, రాధారపు భిక్షపతి, యానాల భాస్కర్ రెడ్డి, నడింపల్లి నాగరాజు, పుల్లెంల మహేశ్, యువ నాయకులు, విద్యార్థి సంఘం నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# గోడ పత్రిక ఆవిష్కరణ

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 14-20 వరకు నిర్వహించనున్న అగ్నిమాపక వారోత్స వాల గోడపత్రికను రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ , నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యలు ఆవిష్కరించారు. విపత్తు సమయంలో అగ్నిమాపక సిబ్బంది చేసే సేవలు ఎంతో గొప్పవని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# వంటింటికి పెట్రోల్ సెగ .. నింగికి నిత్యావసర ధరలు, కొండెక్కిన గ్యాస్ ధరలు

మోత్కూరు, ప్రభాతవార్త :



గత రెండేళ్ళుగా పేద, మధ్య తరగతి వర్గాలను ఎవరిని కదిలించినా 10 మాటల్లో కనీసం రెండు మూడైనా పెరిగిన ధరల గురించే ఉంటున్నాయని, పెట్రోల్, డీజిల్ గ్యాస్, ధరలు, కరెంటు బిల్లు, బస్ చార్జీలు వస్తువు ఏదైనా పెరుగుదల మాత్రం అధికంగా ఉంటుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన పెట్రోల్, డీజిల్ నిత్యావసర సరుకుల ధరలు తక్షణమే తగ్గించాలని ఇతర దేశాలతో పోల్చుకుంటే మన దేశంలో అత్యధికంగా ధరలు పెంచారని కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజుగౌడ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ధరలు పేదలకు అందుబాటులో ఉండేవని, కానీ నేడు సామాన్య ప్రజలకు ధరలు పెరగడం వల్ల అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని, రాబోయే రోజుల్లో కేంద్రంలో, రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి బ్రహ్మరథం పడతారని ధీమా వ్యక్తం చేశారు.

# దివ్యాంగులకు ఉచిత బస్సు పాసులు పంపిణీ

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:




భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో గురువారం టై అండ్ డై అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల పట్టణ వ్యాప్తంగా ఉన్న దివ్యాంగుల కోసం సిటీ అర్బన్ ఉచిత బస్ పాసుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు తడక రమేష్ బస్సు పాసుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం దివ్యాంగులకు బస్సు పాసులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసోసియేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగుల అందరికీ సిటీ అర్బన్ బస్ పాసులను ఉచితంగా అందించామని, తద్వారా దివ్యాంగులందరికీ బస్సుల్లో సిటీ మొత్తం ప్రయాణించడంలో 50% రాయితీ పొందవచ్చని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సుమారు 100 మంది దివ్యాంగులకు సిటీ అర్బన్ బస్ పాస్‌లో, 40 మందికి జిల్లా బస్సు పాసులను వారు అందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భారత లవకుమార్, ఉపాధ్యక్షుడు దోరణాల శేషగిరి, కోశాధికారి భోగ విష్ణు, సహాయ కార్యదర్శి, కర్నాటి నరసింహ, డైరెక్టర్లు ముస్కూరి నరసింహ, సీత భవాని, సీత లక్ష్మణ్, తాటి గిరిబాబు, గంజి బాలరాజు, ఆర్టీసీ ప్రతినిధులు రవీందర్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, పెండం పాండురంగం తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు ఎల్‌ఓసీ చెక్కు పంపిణీ

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

మండలంలోని పెద్ద రావులపల్లి గ్రామానికి చెందిన పల్ల లక్ష్మీ నరసింహారెడ్డికి రూ. 2లక్షల 50వేలు ఎల్‌ఓసీ చెక్కు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సహకారంతో గురువారం గ్రామ సర్పంచ్ మట్ట బాలమణి సుదర్శన్ గౌడ్, బాధితులు సురేష్‌కు రూ. 28వేలు, మోటె అంజయ్యకు రూ. 54వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా టిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆమె తెలిపారు. ఆపదలో ఉన్న ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ పథకం వరంల మారిందని, ఈ అవకాశాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పర్వతం పరమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు మానపాటి సంపత్, నాయకులు పెద్ద బోయిన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# యాదగిరిగుట్టలో మండల పరిషత్ ఆఫీస్‌కు తాళం వేసి నిరసన

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతుండగానే బయటి నుండి లప్పనాయక్ తండా గ్రామస్తులు తాళం వేసి నిరసన తెలిపిన ఘటన గురువారం చోటుచేసుకుంది. బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణం కింద ముంపునకు గురవుతున్న లప్పనాయక్ తండా గ్రామస్తులకు పరిహారం, పునరావాసం, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులిచ్చి ఏడాదిన్నర గడుస్తున్నా అమలు చేయడం లేదంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత 28 రోజులుగా రిజర్వాయర్ కట్టపై కొనసాగుతున్న నిరసన దీక్ష స్థానిక తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అంతకుముందు యాదగిరిగుట్టలో మండల పరిషత్ స ర్వసభ్య సమావేశంలో లప్ప నాయక్ తండా సర్పంచ్ ధనావత్ బుజ్జి శంకర్‌నాయక్ బైఠాయించి నిరసన తెలిపారు. బస్వా పూర్ రిజర్వాయర్ కింద ముంపునకు గురవుతున్న లప్పనాయక్ తండా గ్రామస్తులకు పరిహారం, పునరావాసానికి సంబంధించి ప్రభుత్వం



ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి ఏడాదిన్నర గడుస్తున్నా అమలు చేయడం లేదని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేవారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎంపీపీ

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో ఎంపీటీసీ ప్రతిభ రాజేష్ నాయక్, ఎంపీటీసీ నిధులు ద్వారా ములకలపల్లి మల్లికార్జున స్వామి గుడి ముందు సీసీ రోడ్ నిర్మాణ పనులను ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, జెడ్పి వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్‌లు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2022-23 సంవత్సర 15వ ఆర్థిక సంవత్సర నిధుల నుండి సీసీ రోడ్డు నిర్మాణము పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, జేతిరాం తండా సర్పంచ్ లలిత దేవేందర్ నాయక్, గ్రామ కార్యదర్శి నాగరాజు, గుడి చైర్మన్ సాయి యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బాలు యాదవ్, గ్రామ నాయకులు గణేష్ యాదవ్, ఇలేష్ యాదవ్, కుమార్ యాదవ్, రాజు యాదవ్, దయాకర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు ధ్రువీకరణ పత్రాలు ఇచ్చిన కార్యదర్శులపై చర్యకు ఏకగ్రీవ తీర్మానం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట గ్రామపంచాయతీలో గతంలో పంచాయతీ కార్యదర్శులుగా పనిచేసి తప్పుడు ధ్రువీకరణ పత్రాలు ఇచ్చి అక్రమ రిజిస్ట్రేషన్లకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని గురువారం గ్రామసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. నెహ్రూ నగర్ ఒకటో వార్డులో 80 గజాల స్థలం విషయంలో పంచాయతీ కార్యదర్శులు బోనగిరి శ్రీనివాస్, బోగ గణేష్‌లు పొరపాటు ధ్రువీకరణ పత్రాలు ఇచ్చారని ఆరోపించారు. మైనార్టీలకు చెందిన అబ్దుల్ రహీం అన్వర్‌ల కుటుంబ స్థలం విషయంలో కార్యదర్శులు రాంబాబు తప్పుడు ధృవీకరణ పత్రాలు ఇచ్చారని, సభ దృష్టికి రావడంతో తీవ్ర చర్చ జరిగింది. జిల్లా కలెక్టర్ స్పందించి తప్పు చేసిన కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అంతకుముందు పంచాయతీ కార్యదర్శి రేకులపల్లి భాస్కర్‌రెడ్డి నివేదికను సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆడెపు ఈశ్వర్మ శ్రీశైలం, ఎంపీటీసీ దాచేపల్లి రాజు, ఉపసర్పంచ్ బెజుగం, రాజేశ్వర్ గుప్త, వార్డు సభ్యులు, మాజీ ప్రతనిధులు, నాయకులు, వివిధ శాఖలకు చెందినవారు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్ మాసంలో ఖురాన్‌ను పటించి పూర్తి చేయడం అభినందనీయం

తుంగతుర్తి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:



మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులు రంజాన్ పవిత్ర మాసంలో ఖురాన్‌ను చదివి పూర్తి చేయడం అభినందనీయమని మత గురువు మౌలానా అబ్దుల్ ఆహాద్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో మైనారిటీ గురుకుల పాఠశాలలో ముస్లింలకు పవిత్ర మాసమైన రంజాన్ నెలలో ముగ్గురు విద్యార్థులు ముస్లింల పవిత్ర గ్రంథమైన ఖురాన్‌ను పఠించి పూర్తి చేయడంతో వారికి పూలమాల వేసి శాలువాతో సత్కరించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రంజాన్ నెలలో ఖురాన్ చదవడం అనేది చాలా గొప్ప పుణ్యమని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం మైనార్టి స్కూల్లో ముస్లిం విద్యార్థులకు ఖురాన్ చదివించడం అనేది చాలా గొప్ప విషయం అన్నారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సి పల్ ఉమారాణి, ముస్లిం మత పెద్దలు ఎండి నసురుద్దీన్, అబ్దుల్ మజీద్, మసిదే ఇనూర్, సదర్ సాబ్ షేక్ ఉస్మాన్, మైనార్టి సెల్ అధ్యక్షులు షేక్ నజీర్ ఖాన్ సార్, అశ్వక్, ఓఎస్ కాజ, మొహిద్దిన్, ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## యాదాద్రి లక్ష్మీనరసింహాస్వామి వారి సేవలో ప్రతాప్‌రెడ్డి

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని గురువారం అటవీ శాఖ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ తెలంగాణ ప్రతాప్‌రెడ్డి దర్శించుకున్నారు. ఈయనకు దేవస్థాన అధికారులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. దేవస్థాన పరిసరాలను, అనుబంధ ఆలయాలను తిలకించి పునీతలయ్యారు. అనంతరం అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాదాలను అందజేశారు.

## బస్సులు రాకపోవడంతో గిరిజన విద్యార్థుల తిప్పలు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం పుట్టగూడెం గిరిజన తండా గ్రామానికి చెందిన విద్యార్థులు బస్సులు రాకపోవడంతో అనేక తిప్పలు పడుతున్నారు. గురువారం సర్పంచ్ భర్త రాములు ప్రత్యేక వ్యాన్‌లో విద్యార్థులను రాజాపేట పాఠశాలకు ్రతీసుకువచ్చి తమ బాధను వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా ఇలాగే వ్యానులో విద్యార్థులను తీసుకెళ్తున్నట్లు బాధను వ్యక్తం చేసారు. ఈ విషయంపై యాదగిరిగుట్ట డిపో మేనేజర్‌కు అనేకసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదని, విద్యార్థులకు అనేక ఇబ్బందులు వస్తున్నాయని, విద్యా సంవత్సరం ముగింపు సమయంలో వార్షిక పరీక్షల సమయంలో బస్సులు నడపకపోవడం దారుణమని సర్పంచ్ భర్త రాములు నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మానవత్వంతో డిపో మేనేజర్ స్పందించి బస్సులు నడిపి విద్యార్థుల భవిష్యత్తుకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన కోరారు.

## ప్రత్యేకమైన ఫైలేరియా సర్వే

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో బుధవారం రాత్రి ప్రత్యేకమైన ఫైలేరియా సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా సిహెచ్ఓ రాజయ్య మాట్లాడుతూ.. యాదాద్రి భువనగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మల్లికార్జున్‌రావు ఆదేశాల మేరకు తుర్కపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రపు వైద్యాధికారి సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేకమైన ఫైలేరియా సర్వేను నిర్వహించినట్లు తెలిపారు. ఫైలేరియా క్రిమి రాత్రివేళల్లో మాత్రమే బయటపడుతుంది కాబట్టి తప్పనిసరిగా రాత్రుల్లోనే రక్తపరీక్షలు చేయాలని, ప్రజారోగ్యం కోసం రాత్రినీ లెక్క చేయక పనిచేస్తున్న సిబ్బందిని, ఇటు పంచాయతీ సిబ్బంది, అటు ప్రజలూ ప్రశంసించి తమవంతు సహకారాన్ని అందించి ప్రతి ఒక్కరూ రక్తబనమూనాలిచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, సునీల్ కుమార్, సోమకృష్ణయ్య, ప్రవీణ్‌కుమార్, రమణరెడ్డి, ఎల్.టి.శ్రీకాంత్, ఆశా వర్కర్లు పలుగుల హంస వేణి, పలుగుల విమల తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదగిరిగుట్టలో స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి నివాసంలో డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గుండాల మండలంలో పలు గ్రామాల నుండి సుమారు 200 మంది కాంగ్రెస్, బీజేపీ పార్టీల ముఖ్య నాయకులు నారంల మైసయ్య, యాదవ సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నారముల బాలయ్య, మాజీ ఉపసర్పంచ్ కాంగ్రెస్ పార్టీ, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

## ఐకెపి ధాన్యం కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి:

### ఎమ్మెల్యే భాస్కర్‌రావు

తుంగపాడ్(మిర్యాలగూడరూరల్), ఏప్రిల్ 13 ప్రభాతవార్త

మధ్యదళారులను ఆశ్రయించకుండా రైతులకు మద్దతు కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు అన్నారు. గురువారం ఐకెపి అధ్వర్యంలో అధ్వర్యంలో మిర్యాలగూడ మండలం తుంగపాడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, ఎంపిడిఒ గార్లపాటి జ్యోతిలక్ష్మిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించే రైతులు 17శాతం లోపు తేమ కలిగిన ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనలు పాటించి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, మండల రైతుబంధు సమితి అధ్యక్షులు గడగోజు ఏడుకొండలు, పాక్స్ చైర్మన్ శాగం అదిరెడ్డి, మాజీ ఎంపిపి ఒగ్గు జానయ్య, సర్పంచులు నవ్యసైదులు, ధనవత్ యమునరాంసింగ్, ధనవత్ శారదసైదానాయక్, లావుడి చవాలి, ఎంపిటిసి వీరానాయక్, ఏపిఎం కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, చిమట యాదగిరి, తుమ్మల ఫణికుమార్, సురేష్‌నాయక్, లింగయ్య,ఎఇఒ షఫీ తదితరులు పాల్గొన్నారు.



## రఘునాధపురం మండలం ఏర్పాటయ్యే వరకు మడమతిప్పం: జేఏసీ

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలంలోని రఘునాధపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసర ప్రాంత గ్రామాల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ గురువారం 247వ రోజు మట్టు ఉన్న గ్రామప్రజల సమక్షంలో మహిళలు, యువకులు, పెద్దలు పాల్గొన్నారు. వల్లూరి చిన్న పోచయ్య, ఎలగందుల శ్రీనివాస్, బల్ల మురళీ, కలకుంట్ల కొమురయ్య, గోళి కిరణ్, బొమ్మ నరేష్, బల్ల నరహరి, కటకం నగేష్, కటకం గణేష్, కటకం శివ, గుర్రం సిద్దిరాములు, వడ్లకొండ మధు, తటి ప్రభాకర్, లెల్లెపాటి నర్సి రెడ్డి, పాపిరెడ్డి, బందెల యదగిరి, ఎదునూరి ప్రభాకర్, లెల్లెపాటి నర్సి రెడ్డి, పాము సత్తయ్య, ఆడెపు శ్రీశైలం కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు మండలం ఏర్పాటే లక్ష్యంగా దీక్షలలో అన్ని గ్రామాల (జేఏసీ) అఖిల పక్ష నాయకులు పాల్గొన్నారు.

## రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఎంసీ కోటిరెడ్డి

హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 13:

రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర పొందాలని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. గురువారం అనుముల మండలం మదారిగూడెం, పేరూరు, వీర్లగడ్డతండా గ్రామాలలో ఐకేపీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో అనుముల మండల ఎంపీపీ సుమతిపురుషోత్తం, బీఆర్ఎస్ నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, మన్నెం రంజిత్‌యాదవ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రావుల చినబిక్షంయాదవ్, కుందారపు సైదులు, సంధ్యారాము, పోషం శ్రీనివాస్‌గౌడ్, మనాది పురుషోత్తంయాదవ్, వల్లా మట్టారెడ్డి, మున్న, వర్ర వెంకటరెడ్డి, అన్నెపాక శ్రీను, అల్లి పెద్దిరాజు, బొమ్మ సైదులు, అవుల సైదులు, అవుల వెంకటయ్య, బెడుదూరి వెంకటరెడ్డి, వడ్డే సతీష్‌రెడ్డి, కోటపాటి మధుబాబు, ముజ్జ శ్రీహరి, మాధవరం నరేందర్‌రావు, మనాది శేఖర్, జావిద్, జానీ, రాయనబోయిన రామలింగయ్య, అస్గర్, అబ్దుల్, శోభన్‌బాబు, ఏపీఎం కళావతి, మహిళా సంఘం లీడర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఎక్స్‌ప్రెస్ రైళ్లు అపాలని బిజెపి అధ్వర్యంలో వినతి

మిర్యాలగూడ క్రైం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త



వ్యాపార, వాణిజ్యపరంగా అభివృద్ధి చెందుతున్న మిర్యాలగూడ పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలకు రైల్వేశాఖ మెరుగైన సేవలందించేందుకు గాను మిర్యాలగూడ, నల్లగొండ రైల్వేస్టేషన్లలో నారాయణాద్రి, విశాఖ, చైన్నై, నర్సాపూర్ డెల్టా ఎక్స్‌ప్రెస్‌ను అపాలని బిజెపి జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి అధ్వర్యంలో గురువారం సౌత్‌సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ మేనేజర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల 4500 మంది ప్రయాణికులకు ఈ స్టేషన్లలో రైల్వే స్టాప్ కల్పించడం వల్ల ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. అయన వెంట బిజెపి రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావుతో పాటు రేపాల పురుషోత్తంరెడ్డి, రాశేఖర్‌రెడ్డి, ఎడ్ల రమేష్, సిద్దూలున్నారు.

## ఓబీసీ వర్గాల అభ్యున్నతికి బీజేపీ కృషి

చిట్యాల రూరల్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

ఓబీసీ వర్గాల అభ్యున్నతి కోసం పాడుపడే ఏకైక పార్టీ బిజెపి అని, ఇందుకు బీసీ సామాజిక వర్గానికి చెందిన నరేంద్ర మోదీని దేశ ప్రధానిగా చేయడమే నిదర్శనమని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్దుడు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొండ భవాని ప్రసాద్, నియోజకవర్గ కన్వీనర్ గరిషె రవికాంత్ పేర్కొన్నారు. పల్లె పల్లెకు ఓబీసీ ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని గురువారం మండలంలోని వెంబావి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడుతూ తొమ్మిదేళ్లలో బీసీ వర్గాలకు అందించిన పథకాలు, కార్యక్రమాల వివరాలు ఉన్న కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర మంత్రి వర్గంలో 27 మంది ఓబీసీలకు స్థానం కల్పించిన ఘనత బీజేపీదేనన్నారు. ఓబీసీ విద్యార్థులకు సైనిక్, నవోదయ, కేంద్రీయ విద్యాలయాల్లో రిజర్వేషన్లు, ఓబీసీ విద్యార్థులకు స్కాలర్‌షిప్స్, ఓబీసీల ఉన్నత విద్య కోసం ప్రభుత్వం, ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ అందిస్తుందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణలో బీసీలను తొమ్మిదేళ్లలో అన్ని రంగాల్లో అణచివేసిందన్నారు. బీసీలందరూ ఐక్యంగా ఉంటూ రానున్న ఎన్నికల్లో కెసిఆర్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పి బిజెపి పార్టీని ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కోఆర్డినేటర్ గుండెబోయిన నర్సింహ, బూత్‌కమిటీ అధ్యక్షులు సిద్దగాని అశోక్, పామనగుండ్ల వెంకన్న, గురిజ వెంకన్న, కొంపెల్లి శ్రీశైలం, గుండు లింగస్వామి, అద్దెల కృష్ణారెడ్డి, మల్లేష్, రమేష్, లింగయ్య, నర్సింహ, వెంకన్న, మహేష్, పవన్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రవేశ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

త్రిపురారం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

తెలంగాణ అదర్శ పాఠశాల సొసైటీ అధ్వర్యంలో 2023-24 విద్యా సంవత్సరానికి 6 నుండి 10వ తరగతిలో ప్రవేశాల కొరకు నిర్వహించే పరీక్షలకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కంపసాగర్ అదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ బూరుగు నిర్మల తెలిపారు. గురువారం స్థానికంగా విలేకర్లతో మాట్లాడుతూ అయా తరగతుల్లో ప్రవేశం పొందుకోరే విద్యార్థులకు ఈనెల 16న పరీక్షలు నిర్వహించున్నట్లు తెలిపారు. ఉదయం 10గంట నుండి 12గంటల వరకు 6వ తరగతి విద్యార్థులకు, ఏడు నుండి 10వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం రెండు నుండి 4గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తుదారులు సొసైటీ వెబ్‌సైట్ ద్వారా హాల్‌టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.

## ఫొటో గ్రాఫర్ కుటుంబానికి అర్ధిక సహాయం

హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 13:



ఇటీవల మృతి చెందిన హాలియా ఫొటో గ్రాఫర్ శశి కుటుంబానికి అనుముల, నిడమనూరు మండల ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో గురువారం అర్ధిక సహాయం అందజేశారు. ఈసందర్భంగా అనుముల మండల అసోసియేషన్ 18వేలు, నిడమనూరు మండల అసోసియేషన్ 7100 రూపాయలను శశి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పసుపులేటి కృష్ణ, ఉమ్మడి అనుముల మండల అధ్యక్షులు నడ్డి మల్లేష్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి నాగార్జున, నిడమనూరు మండల అధ్యక్షులు నక్క జానయ్య, ప్రధాన కార్యదర్శి గజ్జి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి గోనే ఉపేందర్, తూము నాగేశ్వర్‌రావు, అకారపు వెంకన్న, మండల సభ్యులు ఉదయరాజు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

మునుగోడు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త



గుర్తు తెలియని మృతదేహం మండల పరిధిలోని కొరటికల్ గ్రామంలోని స్మశానవాటికలో గురు వారం గ్రామస్తులు వృద్దురాలి మృతి చెందడంతో స్థానిక ప్రజలు స్నా నపు గదుల తలుపు తెరవడంతో మృతదేహం కనిపించడంతో భయాందోళనకు గురై స్థానిక పోలీసులకు సమాచారం అందజేయగా ఎస్ఐ సతీష్‌రెడ్డితో పాటు డిఎస్పీ నర్సింహారెడ్డిలు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. పంచనామా నిర్వహించి పూర్తి వివరాలు సేకరించే పనిలో నిమగ్నమయ్యారు.

## అంబేద్కర్ ఉత్సవాల నిర్వహణకు ఆర్ధిక సహాయం

నకిరేకల్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:

చందుపట్ల గ్రామంలో అంబేద్కర్ ఉత్సవాల నిర్వహణకు రూ. 10వేలు ఆర్ధిక సహాయం అంబేద్కర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మాచర్ల సుదర్శన్ మరియు కమిటి సభ్యులకు చందుపట్ల గ్రామ ఎంపిటిసి ఇమ్మడపాక లక్ష్మీవెంకన్న అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక విభాగం నాయకులు సిల్వర్ ప్రభాకర్, మాజీ సర్పంచ్ కొమ్ము వెంకటేశం, మాజీ ఎంపిటిసి కోనే నరసింహరావు గ్రామశాఖ అధ్యక్షులు వనం చంద్రరావు, మాజీ వార్డు మెంబర్స్ శంకర్, మాచర్ల సుధాకర్, జానయ్య, సిల్వేరు సుధారాణి, చింతమల్ల శ్రీను, జిల్లా నాగయ్య, జిల్లా శేఖర్ పందిరి నాగయ్య, చింత లక్ష్మయ్య, ఆరోహన్ రుద్రాక్ష, రమేష్ పెద్ది సైదులు, మాగిసైదులు, గాదె వెంకన్న అంబేద్కర్ ఉత్సవ కమిటి సభ్యులు గ్రామ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రైతుబాంధవుడు సిఎం కెసిఆర్

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త)

ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేయడమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని దేవరకొండ ఎంఎల్ఏ, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రనాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామ సమీపంలో రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత సిఎం కెసిఆర్ రైతు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని భావించి రైతులపై మక్కువతో ఉచిత విద్యుత్, సాగునీరు, రైతుబంధు అందిస్తున్నారని అన్నారు. రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కెసిఆర్ అని అన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారుల చేతిలో మోసపోవద్దనే ఉద్దేశ్యంతో సిఎం కెసిఆర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారని, రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు సజావుగా నిర్వహించాలని అన్నారు. ఈకార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మన్ దూదిపాల



వేణూధర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి, మండల అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్, సిఈఓ పల్లా తిరుపత్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ విష్ణుమూర్తి, హేమంత్‌కుమార్, శంకర్‌నాయక్, శక్రునాయక్, ఎఈవో సురేష్, అమర్‌సింగ్, అశోక్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, గ్యారి శ్రీను, మంగ్యానాయక్, గుండెబోయిన లింగం తదితరులు పాల్గొన్నారు.

# తిరుగులేని శక్తిగా బిఆర్ఎస్

ఆత్మీయ సమ్మేళనంలో ఎంపి బడుగుల, ఎమ్మెల్యే రవీంద్రకుమార్

పెద్ద ఎత్తున పాల్గొన్న కార్యకర్తలు, ప్రజలు

దేవరకొండ,13ఏప్రిల్,(ప్రభావార్త):

దేశ రాజకీయాలలో తిరుగులేని శక్తిగా బిఆర్ఎస్ రూపుదిద్దుకుంటుందని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు.గురువారం దేవరకొండ పట్టణంలోని సాయిరమ్య ఫంక్షన్‌హాల్‌లో జరిగిన దేవరకొండ మండల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో బిఆర్ఎస్ జెండా ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ దేశ రాజకీయాలలో గులాబి శకంమొదలైదని అన్నారు.గులాబి జెండాతోనే తెలుగు ప్రజల జీవితాలలో వెలుగులు నిండాయని స్పష్టం చేశారు. రైతుబంధు,రైతు భీమా పథకాలు యావత్ భారత దేశం మొత్తంలో ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే అమలవుతున్నాయని అన్నారు. పేదింటి ఆడపిల్లల పెళ్లికోసం కళ్యాణ లక్ష్మి ,షాదీముబారక్ పథకాలు గులాబి జెండా ఎగురుతున్న తెలంగాణ రాష్ట్రంలోనేఅని అంతేకాకుండా ఉచిత కరెంటు, మిషన్ భగీరథ వంటి పథకాలు అమలువుతున్నాయని అన్నారు. బిజెపి,కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో ఈ తరహా పథకాల ఊసే లేదన్నారు. కార్యక్రమానికి



ముందు పట్టణంలోని జెడ్పి గ్రౌండ్‌నుండి ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలి నిర్వహించారు. బిఆర్ఎస్ మండల,పట్టణ అధ్యక్షులు టివిఎన్ రెడ్డి,పున్న వెంకటేశ్వర్లు, అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి, వైస్ఎంపిపి చింతపల్లి సుభాష్, వైస్ చైర్మన్ రహత్ అలీ, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకటేష్‌గౌడ్, నాయిని సుదీర్‌రెడ్డి, బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, ఎమ్మెల్యే తనయుడు రమావత్ హిమవంత్ కుమార్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నేనావత్ శ్రీను, బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ, వరమోని అంజిగౌడ్,



తౌఫిక్‌ఖాద్రి, బొడ్డు గోపాల్‌గౌడ్, ఉప్పల శ్రీనివాస్ ,పొన్నబోయిన సైదులు, మహ్మదిరైస్, యువజన విభాగంమండల ,పట్టణ అధ్యక్షులు జెల్ల రేణుగౌడ్, పొట్ట మధు, బిఆర్ఎస్వీ మండల అధ్యక్షులు పాత్లవత్ లక్ష్మణ్, సోషల్ మీడియా అధ్యక్షుడు వాజిద్ పాషా, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు నర్సింహా, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మర్రిచెట్టుతండా గ్రామ పంచాయితి సర్పంచ్ నేనావత్ శ్రీనునాయక్ ఆధ్వర్యంలో కార్యకర్తలు తరలిరాగా, మండలంలోని అన్ని గ్రామాలనుండి నాయకులు కార్యకర్తలు వలు వాహనాలలో ఎమ్మెల్యే అభిమానులు , అనుచరులు భారీగా తరలివచ్చారు. జై రవీంద్రకుమార్ నినాదంతో దేవరకొండ పట్టణం మారుమ్రోగింది.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు అత్యధిక సంఖ్యలో తరలిరావాలి

పెద్దవూర, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త):

బారతరత్న బిఆర్.అంబేద్కర్ 132వ జయంతి పురస్కరించుకుని పెద్దవూర మండలం నుండి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారు 14ఏప్రిల్ 2023 నాడు హైదరాబాద్ నడిబొడ్డున డా.బిఆర్.అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు వివిధ కులాలకు సంబందించిన సహోదర్లు అందరూ నాగార్జునసాగర్ డైనమిక్ లీడర్ ఎమ్మెల్యే నోముల భగత్ నాయకత్వంలో తరలిరావాలని హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ఆడెపు రామలింగయ్య ఆధ్వర్యంలో పిలుపునివ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పెద్దవూర మండల ఎంపిటీసీల ఫోరం అధ్యక్షులు పులిమాల కృష్ణారావు, పెద్దవూర మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తరి పెద్దులు, వైస్ అధ్యక్షులు తుడుం రాకేష్, పెద్దవూర వార్డుమెంబర్ తరి వెంకట్, కోక దేవదాస్, తరి నాగయ్య, తరి కృష్ణయ్య,



బసిరెడ్డిపల్లి గ్రామశాఖ అధ్యక్షులు ఆకారపు లింగయ్య, ఉపసర్పంచ్ తుడుం అంజయ్య, వార్డు మెంబర్ తుడుం లింగయ్య, తుడుం వెంకయ్య, తుడుం సంజీవ పాల్గొనడం జరిగింది.

## గిరిజనగురుకుల పాఠశాలను సందర్శించిన ధర్మానాయక్

దేవరకొండ,13ఏప్రిల్,(ప్రభావార్త):

మండలంలోని కొండ భీమనపల్లి గ్రామపంచాయితీ పరిధి పెంచికల్ పహడ్‌లో ఉన్న గిరిజన బాలికల గురుకుల పాఠశాలను గురువారం బిజెపి సమాజిక న్యాయ వారోత్స వాలలో భాగంగా బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మానాయక్ సందర్శించారు. పాఠశాలలో వసతులను పరిశీలించి ,మెనూ అమలుపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చదాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఏవైన సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. బాగా చదువుకుని ఉన్నతస్థానాలకురావాలని విద్యార్థులకు ఆయన సూచించారు. గిరిజన గురుకుల పాఠశాలలపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి నిరసనగా భవిష్యత్తు ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. ఆయన వెంట గిరిజన రాష్ట్ర నాయకులు కేతావత్ లాలునాయక్, దేవరకొండ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ, కౌన్సిల్ మెంబర్ మల్లేష్



నాయక్, గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రామవత్ అంజి నాయక్, బిజెపి దేవరకొండ మండల ఉపాధ్యక్షుడు ఎర్ర భిక్షపతి, నేరేడుగొమ్ము మండల ప్రధాన కార్యదర్శి అంజి, గిరిజన మోర్చా అధ్యక్షులు మోతీలాల్‌చందు, దశరథు, తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీలలో చిన్నారులకు అన్నప్రాసన

చింతపల్లి,13ఏప్రిల్,(ప్రభావార్త):

అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేయాలని సూపర్వైజర్ సుగుణ అన్నారు. గురువారం కుర్మేడులో అంగన్వాడీ కేంద్రాలలోని పిల్లలకు అన్నప్రాసన ,హ్యాండ్ ఈవెంట్స్ నిర్వహించారు. అన్నప్రాసన చేసిన పిల్లల తల్లులకు రోజు పిల్లలకు అన్న తినిపించడానికి బౌల్స్ అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి శ్వేత శ్రీశై లం గౌడ్, అంగన్వాడి టీచర్స్ దురేసా, వెంకటమ్మ, తల్లులు హాజరయ్యారు.



## అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



కొండమల్లేపల్లి, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త)

దేశాన్ని ఒకతాటిపై నడిపించే రాజ్యాంగాన్ని రచించిన డా.బిఆర్ అంబేద్కర్ ప్రతి ఒక్కరూ గుర్తుచేసుకుని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సయ్యద్ సిద్దిఖి అన్నారు. గురువారం మండల పరిధిలోని గాజీనగర్ గ్రామపంచాయితీలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో అంబేద్కర్‌చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారతదేశానికి రాజ్యాంగం రచించి, దేశ ప్రజలందికి న్యాయం, స్వేచ్ఛ సమానత్వంతోపాటు పేదలకు సంక్షేమ పథకాలను అందించేందుకు అంబేద్కర్ కృషి చేశారన్నారు. ఆదర్శపౌరులుగా ఎదగడానికి విద్యార్థులందరూ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అనుసరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈకార్యక్రమంలో కోఆర్డినేటర్ ప్రసాద్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

## పంపుసెట్ ఏర్పాటు అభినందనీయం



కొండమల్లేపల్లి, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామ పంచాయితీలోని బుడ్డోనితండాలో వేసవికాలం దృష్ట్యా ప్రజలు నీటి సమస్యల తలెత్తకుండా ఉండేందుకు కొండమల్లేపల్లి ఎంపిపి దూదిపాలరేఖ శ్రీధర్ రెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేసిన పంపుసెట్‌ను గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ మండల అభివృద్దే ధ్యేయమని అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలన్నారు. తండాలో పంపుసెట్ ఏర్పాటు చేయడంతో తండావాసులు ఎంపిపి దంపతులకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపిటిసి జగన్ నాయక్, ఉపసర్పంచ్ మంగ్యానాయక్, ఎండి ఖదీర్, వడూదర్, చేపూరి కార్తీక్; రమేష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలి



చండూరు,13ఏప్రిల్,(ప్రభావార్త):

చండూరు మున్సిపాలిటీలో గల3వ వార్డు లకినేనిగూడెంలో బుధవారం ప్రారంభమైన కంటివెలుగు కొనసాగుతోంది. ఇందులోభాగంగా వార్డుకౌన్సిలర్,మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్ గురువారం కంటిపరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకుని వారివారికి అవసరమైన కంటి అద్దాలు తీసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్లు, నర్సులు,ఏఎన్ఎంలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

దేవరకొండ,13ఏప్రిల్,(ప్రభావార్త):

దేశాన్ని ఒక తాటిపై నడిపించే రాజ్యాంగాన్ని రచించిన డా.బిఆర్ అంబేద్కర్‌ను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సయ్యద్ సిద్దిక్ అన్నారు. స్థానిక దేవరకొండ మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి గురువరాం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అతిపెద్ద ప్రజా స్వామ్యమైన భారత దేశానికి రాజ్యాంగం రచించి దేశ ప్రజలకు న్యాయం, స్వేచ్ఛ , సమానత్వంతో పాటు పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషిచేశారనన్నారు. ఆదర్శ పౌరులుగా ఎదగడానికి విద్యార్థులందరూ అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని అనుసరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్, ప్రసాద్, అధ్యాపకులు,తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్‌లో సమస్యల తిష్ట

**దేవరకొండ,ఎప్రిల్13,ప్రభావార్త:**
ఎండ, వాన,చలికి ఓర్చుకొని , వ్యాధులనుండి పంటలను కాపాడుకొని ఆరుగాలం శ్రమించి , అన్ని చోట్ల కష్టాలు, ఆటుపోట్లను ఎదుర్కొని పంట పండించినప్పటికీ , చివరకు పండించిన పంటను విక్రయించే చోట కూడా అన్నదాతను సమస్యలు వెంటాడుతున్నాయి. ప్రభుత్వం రైతులకు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసి వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. దేవరకొండలోని వ్యవసాయ మార్కెట్‌లో ఉన్న సమస్యలతో



రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.కనీసం తాగడానికి మంచినీళ్లకూడా లేని పరిస్థితిలో వ్యవసాయ మార్కెట్ ఉంది. మార్కెట్ యార్డు ఆవరణ అస్తవ్యస్తంగా మారింది. సిసి కెమెరాలు లేవు.రాత్రి వేళల్లో లైట్లు వెలగడంలేదు.ఉన్న లైట్లు పగిలిపోయాయి.రాత్రి వాచ్‌మెన్ ఉన్నాడా,లేడా తెలియదు. పట్టించుకునే నాథుడే కరువయ్యారని రైతులు వాపోతున్నారు.

వేసవితాపం రోజురోజుకు పెరుగుతుండగా యాసంగి వరి ధాన్యాన్ని విక్రయించేందుకు ధాన్యం మార్కెట్‌కు విచ్చేసే రైతుల రద్దీ పెరుగుతుండగా మార్కెట్‌లో రైతుల దాహం తీర్చడానికి ఎలాంటి నీటి సౌకర్యం లేదు, మార్కెట్‌యార్డుకు నీటి సరఫరా బంద్ చేయడంతో రైతులు, హమాలీలు ఇంటి దగ్గరనుండి బయట దుకాణాల వద్దనుండి దాహం తీర్చుకోవడానికి అవస్థలు పడుతున్నారు. కనీసం మార్కెట్ యార్డులో నీటి సరఫరా కల్పించలేని దుర్భర పరిస్థితినెలకొన్నది.




**మరుగుదొడ్ల సౌకర్యం లేదు:**
రైతులకు అత్యవసర సమయాలలో మరుగుదొడ్ల సౌకర్యంలేక బయటకు వెళ్లడంతో రైతులు, హమాలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక మహిళా రైతుల పరిస్థితి చెప్పనలవికాదు, కనీసం మరుగుదొడ్లులేక బయట ప్రాంతాలకు వెళ తున్నారు. మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నా మని పాలక వర్గంపై రైతులు, హమాలీలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు.

**ధాన్యం తూకానికి ఇబ్బంది:**
మార్కెట్‌కు వచ్చిన ధాన్యం కొనుగోలు చేసేందుకు ధర్మకాంట లేకపోవడంతో ధాన్యం తూకానికి ఇబ్బందిగా మారింది. దీంతో ధాననయం విక్రయంలో జాప్యం జరుగుతుందని రైతులు ఆంధోళన చెందుతున్నారు. ప్రస్తుతం ధర్మకాంట బయట మిల్లులలో ఉండటంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కోక తప్పడంలేదు. అనేక ఇబ్బందుల మధ్య ధాన్యం విక్రయాలు జరుగుతున్నాయి. ఒకేచోట అన్ని సౌకర్యాలు లేకపోవడంతో రైతులు తమ బాధలను పట్టించుకునేవారు లేక దిగమింగుతున్నారు. ప్రజా ప్రతినిధులు పట్టించుకోక,పాలక వర్గం పట్టించుకోక రైతులకు పండించిన ధాన్యం అమ్ముకోవడం ఒక యజ్ఞంలా మారింది.

ధాన్యం విక్రయించేందుకు మార్కెట్‌కు వచ్చిన రైతులు విశ్రాంతి తీసుకునేందుకు నిర్మించిన గదులకు తాళం వేయడంతో వారు చెట్లకింద, కవర్‌షెడ్లలో, ఆరుబయట సేద తీరుతున్నారు. అధికారుల తనిఖీ లేకపోవడంతో విశ్రాంతి భవనానికి తాళాలు దర్శనమిస్తున్నాయి. కనీసం సీజన్‌లోనైనా ప్రతిరోజు తెరిచి ఉంచాలనే రైతుల వినతులను మార్కెట్ అధికారులు పట్టించుకోవడంలేదని రైతులు వాపోతున్నారు. మార్కెట్‌లో వినియోగించే యంత్రాలను వినియోగంలోకి తీసుకురావడంలేదు, మరోపక్క రైతు విశ్రాంతి భవనం అస్తవ్యస్తంగా ఉండటమే కాకుండా కనీసం శుభ్రపరచకుండా చెత్తతో దర్శనమిస్తూ తాళాలు వేసి ఉన్నాయి. రైతులకు ,హమాలీలకు కనీస సౌకర్యాలు లేకతీవ్ర ఇబ్బందులు పడవలసిన పరిస్థితి దేవరకొండ మార్కెట్ యార్డులో నెలకొంది. ధాన్యం మార్కెట్ సమస్యల నిలయంగా ,అధ్వాన్నంగా మారింది. యాసంగి కొనుగోళ్ల ప్రారంభం అవుతున్న సందర్భంగా ఇప్పటికైనా పాలక మండలి, సంబంధిత అధికారులు స్పందించి మార్కెట్ యార్డులో తగు సౌకర్యాలు కల్పించాలని రైతులు,హమాలీలు పత్రికాముఖంగా విజ్ఞప్తి చేస్తున్నారు.

# చౌటుప్పల్‌లో వంద పడకల ఆస్పత్రి ఏర్పాట్లు స్థల పరిశీలన

## 18న మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా శంఖుస్థాపన

### ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

**చౌటుప్పల్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**
చౌటుప్పల్‌లోని ప్రభుత్వ సివిల్ ఆస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా మార్చడం కోసం ఈ నెల 18న వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు చేతుల మీదుగా శంఖుస్థాపన చేసుకోవడం జరుగుతుందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక సివిల్ ఆస్పత్రి ఏరియాలో నిర్మాణాల స్థలాలను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన





మాట్లాడుతూ గత ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గంకు వంద పడకల ఆస్పత్రి ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు సిఎం కెసిఆర్ ఆస్పత్రిని మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, గ్రంధాలయ చైర్మన్ ఊడుగు మల్లేశంగౌడ్, కౌన్సిలర్లు ఎండి.బాబాషరీఫ్, బండమీది మల్లేశం, లింగస్వామి , బొడిగె అరుణ బాలక్రిష్ణ, తాడూరి శిరీష పరమేష్, సిహెచ్‌సి వైద్యాధికారిణి డా॥అలివేలు, డా॥ వర్కాల పాండురంగం, చిమిర్యాల సర్పంచు దోనూరి జైపాల్‌రెడ్డి, బిఆర్‌ఎస్ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, ఖలీల్, గంగరాములు తదితరులున్నారు.

## యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహా స్వామివారికి బంగారు కిరీటాలు బహూకరణ





**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**
యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారికి హైదరాబాద్‌కి చెందిన ఎం.ప్రకాష్‌ముదిరాజ్ స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న అనంతరం స్వామివారికి సుమారు రూ.30 లక్షలు విలువ చేసే 429 గ్రాముల బంగారంతో చేసిన మూడు కిరీటాలు, 520 గ్రాముల వెండితో చేసిన ప్లేట్లు విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా అర్చకులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు

## జాతర విజయవంతానికి అధికారులంతా సమిష్టిగా కృషి చేయాలి

### -జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:**
భూదాన్ పోచంపల్లి మండలంలోని పిల్లాయిపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్రంలోని ఏకైక దేవాలయమైన ఎరకలి నాంచారమ్మ దేవాలయ జాతర మే 4,5వ తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం అధికారిక లాంచనలతో నిర్వహిస్తున్న నేపథ్యంలో కాగా ఒకటో రెండో తేదీల్లో ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో గురువారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం జాతరకు సంబంధించిన పోస్టర్ని ఆమె ఆవిష్కరించారు. అనంతరం జాతర ఏర్పాట్లతో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మరుగుదొడ్లు, విద్యుత్, రోడ్లకు సంబంధించిన పనులను త్వరగా పూర్తిచేసి జాతరను విజయవంతం చేయడానికి అధికారులు కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వీరా బాయి, సర్పంచ్ అందెల హరీష్ యాదవ్, ఎంపీటీసీ బందారపు సుమలత, లక్ష్మణ్ గౌడ్, ఎరుకలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుతాటి రాములు, జిల్లా అధ్యక్షులు కుతాడి సురేష్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ, ఉపాధ్యక్షులు కేసారం నాగులు, సలహాదారులకు కేసారం మల్లేష్, యువజన విభాగం కన్వీనర్ కుతాడి విశ్వనాథం, గ్రామశాఖ నాయకులు కుతాటి మహేష్, కుతాటి భాస్కర్, యాదగిరి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ త్యాగాలకు ప్రతీక

**నార్కట్‌పల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**
మహమ్మదీయుల పవిత్రమైన రంజాన్ పండుగ త్యాగాలకు ప్రతీక అని ముఖ్యమంత్రికేసీఆర్ పేరొ న్నారు.కార్యకర్తలందరికీ రంజాన్ నెల శుభాకాంక్షలు తెలుపుతూ బుధవారం హైద్రాబాదులో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో నార్కట్‌పల్లికి చెందిన బిఆర్ఎస్ నాయకులు రహీంఖాన్‌కు ఖర్జూరం తినిపించి అందరికీ ఆనందాన్ని కలిగించారు.పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ అభివృద్ధికి పాటు పడుతున్న తనవంటి నాయకులను గుర్తుంచుకుని అక్కున చేర్చుకుని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఉపవాసం ముగించడం ఆనందకరంగా ఉందని ఆయన అన్నారు.